RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :312 సోమవారం , మార్చి 09, 2026, పేజీలు -20 వెల :5/-

## కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

### ఒకే ప్రాంగణంలో ఉభయ సభలు ఉండేలా రేవంత్ సర్కార్ నిర్ణయం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ శాసనసభ ప్రాంగణంలోని చారిత్రక పాత అసెంబ్లీ భవనం ఇకపై శాసన మండలి (లెజిస్లేటివ్ కౌన్సిల్)గా సేవలు అందించనుంది. అత్యాధునిక హంగులతో ఆధునీకరించిన ఈ భవనాన్ని ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే జరగనున్నాయి. నిజాం కాలం నాటి ఇండో–సార్సెనిక్ వాస్తుశైలిలో నిర్మితమైన ఈ భవనంలో గతంలో హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీ, ఆ తర్వాత ఉమ్మడి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరిగేవి. 2014 రాష్ట్ర విభజన తర్వాత దీనిని ఏపీ అసెంబ్లీకి కేటాయించారు. అయితే ఏపీ అసెంబ్లీ అమరావతికి తరలివెళ్లడంతో ఈ భవనం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. 2023లో కాంగ్రెస్ - మిగతా2లో

## ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** నేర్పు.. ఓర్పు.. విజయం.. మహిళల సొంతమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలగా పని చేస్తూ మహిళలు విజయాలు సాధిస్తున్నారన్నారు. ఆదివారం నాడు బంజారాహిల్స్‌లోని కుమురం భీం ఆదివాసి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాతో కలిసి సీతక్క ఘనంగా నిర్వహించారు. - మిగతా2లో

## ఏ ఇంట్లో పుట్టినా మహిళల పై వివక్ష ఉంటుంది

### మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమం లేదన్న కవిత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పెద్దకులం, చిన్నకులమంటూ ఏదీ లేదని మహిళలందరిదీ ఒకే కులమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఏ ఇంట్లో పుట్టినా సరే వారిపై వివక్ష ఉంటుందని అన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. 'గివ్ హర్ స్పేస్' పేరిట పోస్టర్‌ను - మిగతా2లో

## మమతా ప్రభుత్వాన్ని దేశం క్షమించదు: ప్రధాని మోదీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పశ్చిమ బెంగాల్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ప్రధాని మోదీ మండిపడ్డారు. రాష్ట్రపతి ముర్ముని మమతా ప్రభుత్వం అవమానించిందన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని దేశంతోపాటు నారీ శక్తి క్షమించదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో - మిగతా2లో

## త్వరలోనే తెలంగాణలో ఉచిత స్కూటీలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థినులకు తీపి కబురు అందించారు. చదువుకునే ఆడబిడ్డల ప్రయాణ కష్టాలను తీర్చడంతో పాటు, వారిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తరఫున ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రజాభవన్‌లో ఘనంగా - మిగతా2లో

## రైతు సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉంది



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈరోజు(ఆదివారం)మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్, రైతుల వసతి గృహాన్ని బండి సంజయ్ ప్రారంభించారు. - మిగతా2లో

## ఇజ్రాయెల్ దాడిలో ఖమేనీ కుమారుడికి గాయాలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఇరాన్ దివంగత సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ కుమారుడు మొజ్తబా ఖమేనీ ఇజ్రాయెల్ దాడిలో గాయపడ్డారు. ఖమేనీ వారసుడిగా మొజ్తబా పేరు వినిపిస్తోంది. అయితే ఫిబ్రవరి 28న లయన్స్ రోర్‌లో భాగంగా ఇజ్రాయెల్ చేపట్టిన దాడుల్లో అలీ ఖమేనీతో పాటు 40 మంది కీలక నాయకులు, జనరల్స్ ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో మొజ్తబా భార్య జహ్రా కూడా మరణించారు. ఈ దాడి నుంచి మొజ్తబా మాత్రం ప్రాణాలతో బయట పడినట్లు తెలుస్తోంది. - మిగతా2లో

## భారత్ మాకు ముఖ్యమైన భాగస్వామి




2లో

### అందుకే ఆ నిర్ణయం తీసుకున్నాం: ట్రంప్

## కామారెడ్డిలో ముగ్గురు చిన్నారుల అదృశ్యం కేసులో వీడిన మిస్టరీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలోని కామారెడ్డి పట్టణంలో ముగ్గురు పిల్లల అదృశ్యం కేసులో మిస్టరీ వీడింది. ఆర్థిక ఇబ్బందులు భరించలేక కన్న తండ్రే తన ముగ్గురు కుమార్తెలను చెరువులో తోసి చంపేశాడు. ఈ ఘటనలో షిఫత్ (8), అయత్ (7), మరియం (5) అనే ముగ్గురు - మిగతా2లో

## హస్కీ వాయిస్‌కు పడిపోయి రూ. 24 లక్షలు పోగొట్టుకున్న వృద్ధుడు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పంథాలో మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో ఓ వృద్ధుడు సైబర్ మోసానికి గురై భారీగా డబ్బు పోగొట్టుకున్నాడు. కేటుగాళ్ల మాయ మాటలు నమ్మి ఏకంగా రూ. 24 లక్షలు సమర్పించుకున్నారు. ఈ ఘటన హైదరాబాద్‌లో కలకలం రేపింది. - మిగతా2లో

## తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్ర కీలకం: కేసీఆర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళాలో కానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మహిళలు సామాజిక సంపద సృష్టి కర్తలని,దేశాభివృద్ధిలో పురుషుడితో - మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్
GENERAL NEWS

## కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అసెంబ్లీ మరియు కౌన్సిల్ రెండూ ఒకే ప్రాంగణంలో ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ హెరిటేజ్ భవనాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ (ఏకేటీసీ) సహకారంతో రూ.30 కోట్లతో 18 నెలల పాటు ఈ పనులు సాగాయి. ఇందులో అధునాతన డ్రైనేజీ, ఎలక్ట్రికల్ సిస్టమ్స్, ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. సీఎం, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కోసం ప్రత్యేక ఛాంబర్లు, మీడియా హాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ భవనం పార్లమెంట్ తరహాలో ఎంతో అద్భుతంగా ఉందని, సభ్యులకు అన్ని సౌకర్యాలు కల్పించామని మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. 2018 నుంచి ఇప్పటివరకు జూబ్లీహాల్‌లో మండలి సమావేశాలు జరుగుతుండగా, ఇకపై ఆ హాల్‌ను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు వినియోగించనున్నారు. అలాగే ఉభయ సభల సంయుక్త సమావేశాల కోసం కొత్త సెంట్రల్ హాల్ నిర్మించే యోచనలో కూడా ప్రభుత్వం ఉంది.

## ఏ ఇంట్లో పుట్టినా మహిళల పై వివక్ష ఉంటుంది

-మొదటిపేజీ తరువాయి

'గివ్ హర్ స్పేస్' పేరిట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'స్టాండ్ విత్ హర్' కాదు, 'గివ్ హర్ స్పేస్' జాగృతి నినాదమని వెల్లడించారు. కేవలం మహిళా దినోత్సవం రోజే కాదని, ప్రతిరోజు మహిళని గౌరవించాలని ఆమె సూచించారు. మహిళను తండ్రి, భర్త, అన్న ఇలా అందరూ తక్కువగానే చూస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదని ఆమె పేర్కొన్నారు. సామాజిక తెలంగాణ సాధనలోనూ వారి పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళల పై నేరాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు 33 శాతం సీట్ల రిజర్వేషన్ సాధనతో జాగృతి చరిత్ర సృష్టించిందని అన్నారు.

## రైతు సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉంది

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రూ.1.50000 కోట్లు కేటాయించారని ప్రస్తావించారు. ఆరోగ్యవంతమైన సమాజం తయారు కావాలంటే సేంద్రీయ వ్యవసాయం కొనసాగించాలని సూచించారు. సేంద్రీయ వ్యవసాయంతోనే ఆరోగ్య దేశం సాకారమవుతుందని తెలిపారు. దేశంలో 60 కోట్ల మంది రైతులు ఉండగా.. రాష్ట్రంలో 60 లక్షల మంది ఉన్నారని ప్రస్తావించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## ఇజ్రాయెల్ దాడిలో ఖమేనీ కుమారుడికి గాయాలు

-మొదటిపేజీ తరువాయి

ఇజ్రాయెల్ దాడి చేసిన సమయంలో మోజ్తబా తన తండ్రితో పాటు కాంపౌండ్‌లోనే ఉన్నారా అన్న విషయం వెల్లడి కావాల్సి ఉంది. ఆయనకు గాయాల తీవ్రత కూడా తెలియరాలేదు. ఈ దాడి నుంచి మోజ్తబా ప్రాణాలతో బయటపడ్డారని, కానీ గాయపడ్డారని ఇజ్రాయెల్ భద్రతా అధికారులు కూడా భావిస్తున్నారు. అలీ ఖమేనీ తర్వాత ఇరాన్ తదుపరి నేతగా మోజ్తబా ముందు వరుసలో ఉన్నారు. ఇతనికి ఇరాన్‌లోని శక్తిమంతమైన ఐఆర్జీసీపై పట్టు ఉంది. దీనితో ఆయనే ఖమేనీ స్థానాన్ని భర్తీ చేస్తారని అందరూ భావిస్తున్నారు. అయితే 88 మంది సభ్యులున్న గార్డియన్ కౌన్సిల్‌లో కొందరు మాత్రం అధికారాన్ని వారసత్వంగా మోజ్తబాకు అందించడాన్ని వ్యతిరేకిస్తున్నారని సమాచారం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా మోజ్తాబాకు అధికారం అప్పగించేందుకు ససేమీరా అంటున్నారు.

## తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్ర కీలకం

-మొదటిపేజీ తరువాయి

మహిళలు సామాజిక సంపద సృష్టికర్తలని, దేశాభివృద్ధిలో పురుషుడితో సమానంగా స్త్రీ భాగస్వామ్యం ఇమిడి ఉందని వ్యాఖ్యానించారు. సంతానోత్పత్తి అనే అనివార్యమైన ధర్మాన్ని పాటించాల్సిన బాధ్యత స్త్రీకి ప్రకృతి కేటాయించిందని వివరించారు. మానవ మనుగడను కొనసాగించే ప్రత్యేక కర్తవ్యాన్ని అనేక కష్టాలతో నిర్వర్తిస్తున్న మహిళ త్యాగశీలి అని కొనియాడారు. ఆకాశంలో సగమై, అపారమైన శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్న మహిళా లోకానికి అన్ని రంగాల్లో పురుషుడుతో సమానమైన అవకాశాలను మరింతగా అందించినప్పుడు మాత్రమే, కుటుంబాభివృద్ధి సంపూర్ణ మవుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. తద్వారా సమాజ, దేశ, ప్రపంచాభివృద్ధి ఫరిడవిల్లుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో, అనంతర స్వయం పాలనలో తెలంగాణ మహిళల పాత్ర గొప్పదని వివరించారు. మహిళా సాధికారత దిశగా, వారి సంక్షేమం, ప్రగతికోసం పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన పలు కార్యక్రమాలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. మహిళా సాధికారతను మరింతగా పెంచే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## హస్కీ వాయిస్‌కు పడిపోయి రూ. 24 లక్షలు పోగొట్టుకున్న వృద్ధుడు

-మొదటిపేజీ తరువాయి

గోపన్‌పల్లికి చెందిన 80 ఏళ్ల బాధితుడికి 'రిధివెలే' అనే పేరుతో ఓ మహిళ ఫోన్ చేసింది. తన మాటల గారడీతో వృద్ధుడిని నమ్మించి యాప్స్‌లో పెట్టుబడి పెడితే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని ఆశ చూపింది. ఆమె మాటలను పూర్తిగా విశ్వసించిన వృద్ధుడు, ఆమె చెప్పిన యాప్‌లో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. కొద్ది రోజులకే ఆయన ఖాతాలో రూ. 62.77 లక్షల లాభం వచ్చినట్లు యాప్‌లో కనిపించడంతో బాధితుడు ఆనందపడ్డారు. ఆ డబ్బును విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నించగా 'కన్వర్షన్ ఫీజు' చెల్లించాలంటూ మోసగాళ్లు కొత్త నాటకం మొదలుపెట్టారు. దాంతో బాధితుడు పలు దఫాలుగా దాదాపు రూ. 24.38 లక్షలను వారు చెప్పిన బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. అయినప్పటికీ ఇంకా డబ్బు కావాలని వేధించడంతో ఆయనకు అనుమానం వచ్చింది. వారిని నిలదీయడంతో అటువైపు నుంచి ఫోన్ కట్ చేశారు. తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు వెంటనే సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు.

# ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

అందులో భాగంగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా స్వయం సహాయక సంఘం సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలను ఈ సందర్భంగా వారు ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సెర్ఫ్ కుటుంబసభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామన్నారు. ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతోపాటు వైద్య ఆరోగ్యశాఖకు ఆమె ధన్యవాదాలు చెప్పారు. మహిళలకంటూ ఒకరోజు ఉండాలని ఐక్యరాజ్యసమితి 1975లో గుర్తించిందని గుర్తు చేశారు. ఇంతకు ముందు ఒక సోషలిస్టు జర్మనీ నాయకురాలు క్లారా జేట్కిన్ మహిళల సమస్యల మీద పోరాటాలు చేశారని వివరించారు. కర్మాగారాల్లో మహిళలకు వేతనాలు స్వల్పంగా ఉండేవన్నారు. కనీసం ఓటు హక్కు కూడా మహిళలకు లేదని చెప్పారు. కానీ మహిళలు పోరాటాలు చేసి తమ హక్కులను సాధించుకున్నారని వివరించారు. అవకాశం ఇస్తే అంతరిక్షంలోకి వెళ్తారని మహిళలు నిరూపించారన్నారు. కుటుంబాలు, పంట పొలాల నుంచి అంతరిక్షం వరకూ అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. పంట పొలాల్లో 80 శాతం పని మహిళలే చేస్తారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో పని చేస్తున్నామన్నారు. వినూత్న వ్యాపారాలతో ఆర్థికంగా ఎదుగుతున్న మహిళా సంఘాలను ఈ రోజు సన్మానించుకున్నామని చెప్పారు. వారు తెలంగాణ మహిళా సమాజానికి ఆదర్శప్రాయులని తెలిపారు. మహిళలు అందరి గురించి ఆలోచిస్తారు.. కానీ తమ గురించి ఆలోచించే సమయం వారికి దొరకదన్నారు. అందుకే మహిళలకు ఆరోగ్యంగా పని చేసే శక్తి ఉండేందుకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఆడ పిల్లలు ఉన్నారని గుర్తు చేశారు. అందుకే వారికి ఆడవారి ఇబ్బందులు తెలుసునన్నారు. కాబట్టి మనకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. లోన్ బీమాతోపాటు ప్రమాద బీమాతో వారికి భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా లోన్‌లు ఇప్పించి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. హైటెక్ సిటీలో రూ.వందల కోట్ల విలువైన మార్కెట్‌ను మహిళా సంఘాలకు అప్పగించామని గుర్తు చేశారు. సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ నాయకత్వంలో మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదుగుతున్నాయని వివరించారు. ఇప్ప పువ్వు లడ్డూలు మొదలుకొని రైస్ మిల్లుల నిర్వహణ వరకు, ఆర్టీసీ అద్దె బస్సులు, సోలార్ ప్లాంట్లకు మహిళలు ఓనర్లు అవుతున్నారని మంత్రి సీతక్క సంతోషం వ్యక్తం చేశారు. బస్ స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో శిశువులకు పాలిచ్చే గదుల ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందుకు సంబంధించిన గదుల నమూనాను మంత్రులు సీతక్క, దామోదర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండారు శోభారాణితోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మమతా ప్రభుత్వాన్ని దేశం క్షమించదు: ప్రధాని మోదీ

-మొదటిపేజీ తరువాయి

దేశంలో అత్యున్నతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న ఆమెను ఈ విధంగా అవమానించిందంటూ ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. పశ్చిమ బెంగాల్‌లో శనివారం తన పర్యటన సందర్భంగా మమతా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై రాష్ట్రపతి ముర్ము అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు. శనివారం పశ్చిమ బెంగాల్‌లో తన పర్యటన సందర్భంగా రాష్ట్రప్రభుత్వం వ్యవహరించిన తీరుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పెదవి విరిచారు. తన పర్యటన వేళ.. రాష్ట్రప్రభుత్వం సరైన చర్యలు చేపట్టలేదని ముర్ము వ్యాఖ్యానించారు. రాష్ట్రపతి ముర్ము వ్యాఖ్యలపై సీఎం మమతా బెనర్జీ తనదైన శైలిలో స్పందించారు. ఇవి బీజేపీ ఆదేశాలతో.. రాజకీయపరమైనవని ముర్ము వ్యాఖ్యలను సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ వేదికగా 9వ అంతర్జాతీయ సంతాలి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. దేశ రాష్ట్రపతి హోదాగా అత్యున్నత పదవిలో ఉన్న ముర్ము శనివారం పశ్చిమ బెంగాల్ విచ్చేశారు. ఈ సందర్భంగా సీఎం మమతా బెనర్జీ, ఆమె కేబినెట్ సహచరులు ఎవ్వరూ ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఇక ప్రోటోకాల్ ప్రకారం ఎయిర్ పోర్టులో ముర్ముకు వారెవ్వరూ స్వాగతం పలకలేదు. అలాగే ఈ అంతర్జాతీయ సమావేశానికి భారీగా ప్రజలు హాజరుకారని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడింది. దాంతో ఈ సదస్సు వేదికను మరో ప్రాంతానికి మార్చింది. మొత్తం ఈ వ్యవహారంతో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై బీజేపీ ఆరోపణలు గుప్పించింది. ఈ ఆరోపణలను సీఎం మమతా బెనర్జీతోపాటు ఆ పార్టీ నేతలు తిప్పికొట్టారు. మరో రెండు నెలల్లో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని.. అలాంటి వేళ మోదీ నేతృత్వంలోని బీజేపీ దూకుడుగా వ్యవహరిస్తోందంటూ సీఎం మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా ఈ రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది.

# త్వరలోనే తెలంగాణలో ఉచిత స్కూటీలు

-మొదటిపేజీ తరువాయి

ప్రజాభవన్‌లో ఘనంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం.. మహిళా సాధికారతకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు... త్వరలోనే ఈ ఉచిత స్కూటీల పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు, గృహలక్ష్మి పథకం ద్వారా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని గుర్తు చేశారు. ఇప్పుడు విద్యార్థినులకు ఉచిత స్కూటీలు ఇవ్వడం ద్వారా వారి విద్యకు, స్వావలంబనకూ మరింత తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.

**హైదరాబాద్‌కు కాలుష్య విముక్తి**

నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు మరో భారీ నిర్ణయాన్ని సీఎం ప్రకటించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడంలో కాలుష్యమే పెద్ద అడ్డంకిగా మారిందని, ఇది నాన్ లివింగ్ సిటీగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. డిసెంబర్ 9వ తేదీలోపు నగరంలో డీజిల్ బస్సులు కనిపించవని, ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులన్నింటినీ జిల్లాలకు తరలిస్తామని తెలిపారు. నగర ప్రజల కోసం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామన్నారు. అంతేకాకుండా, నగరంలో తిరిగే పెట్రోల్, డీజిల్ ఆటోలను కూడా ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తామని చెప్పారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేస్తే 'జీరో ట్యాక్స్' విధిస్తామని, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను వెలుపలికి తరలిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**మహిళా జర్నలిస్టులకు సత్కారం**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా మీడియా నిలుస్తోందని, ఆ వారధికి సారథులుగా ఉన్న మహిళా జర్నలిస్టులను సత్కరించుకోవడం సంతోషంగా ఉందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ మహిళా జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు డిజిటల్ కరెన్సీ రూపంలో కానుకలు అందజేశారు. రెండేళ్ల ప్రజాపాలనలో వచ్చిన మార్పులకు ఆడబిడ్డలే ప్రత్యక్ష సాక్షులని, తన ప్రభుత్వానికి వారే బ్రాండ్ అంబాసిడర్లని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు.

## భారత్ మాకు ముఖ్యమైన భాగస్వామి

-మొదటిపేజీ తరువాయి

"భారత్ మాకు ముఖ్యమైన భాగస్వామి... అందుకే రష్యా ఆయిల్ కొనుగోలు విషయంలో 30 రోజుల పాటు వెసులుబాటు కల్పించాం" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. పశ్చిమ ఆసియా, గల్ఫ్ ప్రాంతాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం, ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ ఆయిల్ మార్కెట్‌పై పడుతున్న ఒత్తిడిని తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. శనివారం ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడిన ట్రంప్ ఈ విషయాన్ని అధికారికంగా ధృవీకరించారు. అమెరికా ఆంక్షల కారణంగా సముద్రంలో నిలిచిపోయిన రష్యన్ క్రూడ్ ఆయిల్ షిప్‌మెంట్‌లను భారతీయ రిఫైనరీలు కొనుగోలు చేసేందుకు ఈ 30 రోజుల గడువు ఉపయోగపడుతుందని ట్రంప్ తెలిపారు. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి సమీపంలో భద్రతా కారణాల రీత్యా ఆయిల్ సరఫరాకు అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉండటంతో, అంతర్జాతీయ మార్కెట్లో కొరత రాకుండా ఉండేందుకు ఈ తాత్కాలిక నిర్ణయం తీసుకున్నామన్నారు. అయితే, ఈ కొనుగోలు ద్వారా రష్యాకు కొత్తగా ఎలాంటి ఆర్థిక ప్రయోజనం ఉండదని ట్రంప్ తేల్చిచెప్పారు. ప్రపంచవ్యాప్తంగా, అమెరికాలోనూ ఆయిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, పరిస్థితి త్వరలోనే సర్దుబాటు అవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు అమెరికా ఇంధన శాఖ కార్యదర్శి క్రిస్ రైట్ మాట్లాడుతూ.. ఇది కేవలం స్వల్పకాలిక చర్య మాత్రమేనని, ప్రపంచ చమురు ధరలను స్థిరంగా ఉంచడమే దీని ఉద్దేశమని పేర్కొన్నారు. రష్యాపై ఉన్న తమ ఆంక్షల విధానంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు.

## కామారెడ్డిలో ముగ్గురు చిన్నారుల అదృశ్యం కేసులో వీడిన మిస్టరీ

-మొదటిపేజీ తరువాయి

నిందితుడైన తండ్రి, ఆటో డ్రైవర్ ఇస్మాయిల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఏఎస్పీ చైతన్య రెడ్డి మీడియా సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు ఇస్మాయిల్ తన భార్యతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వచ్చి, ఉదయం 10 గంటల నుంచి తన ముగ్గురు కూతుళ్లు కనిపించడం లేదని ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సోషల్ మీడియాలో బాలికల ఫోటోలు షేర్ చేసి గాలింపు చేపట్టారు. విచారణలో భాగంగా, పిల్లలను అల్పాహారం కోసం హోటల్‌కు తీసుకెళ్లి తర్వాత వదిలేశానని ఇస్మాయిల్ చెప్పాడు. అయితే, ఎక్కడ వదిలేశాడనే విషయంపై పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. సీసీటీవీ ఫుటేజ్, నిందితుడి ఫోన్ కాల్ రికార్డులను పరిశీలించిన అనంతరం అతడిని అదుపులోకి తీసుకుని గట్టిగా విచారించగా, తానే వారిని పెద్దచెరువులో తోసి చంపినట్లు అంగీకరించాడు. దాదాపు రూ. 5 లక్షలకు పైగా అప్పులు ఉన్నాయని, వాటిని తీర్చలేక, పిల్లలను పోషించలేక ఈ దారుణానికి పాల్పడినట్లు ఇస్మాయిల్ పోలీసుల ఎదుట ఒప్పుకున్నాడు. నిందితుడి భార్య షబీనా కూలి పనులకు వెళ్లిన సమయంలో ఈ ఘాతుకం జరిగింది. గజ ఈతగాళ్ల సహాయంతో పోలీసులు శనివారం రాత్రి ఇద్దరి, ఆదివారం ఉదయం మరొకరి మృతదేహాన్ని వెలికితీశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతడికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కేసులో లోతైన విచారణ కోసం నిందితుడిని పోలీస్ కస్టడీకి కోరతామని ఏఎస్పీ తెలిపారు.

# రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మహిళల హక్కులను కాల రాస్తున్నాయి






**- ప్రగతిశీల మహిళ సంఘం డివిజన్ అధ్యక్షురాలు కామ్రేడ్ జక్కుల విజయ**

నర్సంపేట/దుగ్గొండి/ మార్చి 8 తెలంగాణ పత్రిక

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో దుగ్గొండి మండలం గిర్నిబావి సెంటర్లో మహిళా దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించిన ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు కామ్రేడ్ జక్కుల విజయ ఈ సందర్భంగా కామ్రేడ్ జక్కుల విజయ మాట్లాడుతూ మహిళలపై దాడులు, అఘాయిత్యాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. .. మణిపూర్ లో బాలికను నగ్నంగా ఊరేగించిన ఘటనలు దోషులకు శిక్ష పడలేదన్నారు మహిళలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు మోదీ ప్రభుత్వం ఇచ్చిన బేటీ పడావో బేటీ బచావో నినాదం ప్రచారానికే తప్ప అమలు కావడం లేదన్నారు. మహిళల పై నేరాలు, హత్యాచారాలు, లైంగిక దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో మహిళలు, బాలికలపై జరిగిన దాడులను వివరించారు. పార్లమెంట్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదించినా అమలులో కాలయాపన చేస్తున్నారని మహిళా రిజర్వేషన్ 33 శాతం పార్లమెంటులో బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు... రాష్ట్రంలో మద్యం వ్యాపారం విచ్చలవిడి సాగుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని మద్యాం తెలంగాణ గా మార్చిందని ఎద్దేవా చేశారు...... అంగన్వాడి ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజనం మోష్మా ఆర్పి ఐకెపి వివో ఏ ఉపాధి హామీ పథకం కాలాలో పనిచేస్తున్న మహిళలను ప్రభుత్వం శ్రమదోపిడికి గురిచేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ప్రగతిశీల డివిజన్ నాయకురాలు గొల్లే నా స్వరూప ,ఆకుల శైలజ, జన్ను సంధ్య,బొమ్మెడ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ పై అవగాహన పెంచాలి





**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి,8

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం చుంచుపల్లి మండలం నందతండా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్‌ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న కార్యకలాపాలను పరిశీలించారు. గ్రామంలో ఉత్పత్తి అయ్యే ప్లాస్టిక్ వ్యర్థాలను సక్రమంగా సేకరించి శుద్ధి చేసి వినియోగించే విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో వ్యర్థాల వర్గీకరణ, సేకరణ, నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం సుజాతనగర్ మండలం సీతంపేట బంజారా గ్రామపంచాయతీలో స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామస్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో తడి వ్యర్థాలు , పొడి వ్యర్థాలు వేర్వేరుగా వర్గీకరించి ఇవ్వడం ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉండటానికి సహకరించాలని ప్రజలకు సూచించారు. వ్యర్థాలను సరైన విధంగా వేరు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు గ్రామ స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా మార్చుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పీఓ, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్,సంబంధిత ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు, స్వయం సహాయక సంఘాల మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కుల పరిరక్షణతోనే మహిళా సాధికారత సాధ్యం

**- అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సమైక్య ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల.రాగసుధ**

నర్సంపేట మార్చి 8 తెలంగాణ పత్రిక




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం "రాజ్యాంగ హక్కులు–మహిళా సాధికారత" అనే అంశం పై ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు జిల్లాఅధ్యక్షురాలు మాలోతు ప్రత్యూష అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో సదస్సు నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సుకి ముఖ్యఅతిథిగా హాజరై న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల. రాగసుధ మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సమాన హక్కులు, గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం జరిగిన పోరాటాలను గుర్తు చేసే ముఖ్యమైన రోజు అని,భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులను హామీ ఇచ్చిందని,అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఆ హక్కులు పూర్తిగా అమలు కావడం లేదన్నది ఆందోళనకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 మహిళలకు సమానత్వ హక్కును, ఆర్టికల్ 15 లింగ వివక్షను నిషేధిస్తూ సమాన అవకాశాలను కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలపై ఉంచిందని,అలాగే ఆర్టికల్ 16 ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని పేర్కొంటుందని,ఆర్టికల్ 39, 42 వంటి విధానదర్శక సూత్రాలు మహిళలకు సమాన వేతనం, ప్రసూతి సంరక్షణ, గౌరవప్రదమైన పని పరిస్థితులను కల్పించాల్సిన బాధ్యత ను రాష్ట్రాలపై ఉంచాయని అన్నారు. దేశంలో మహిళలపై హింస, అత్యాచారాలు, హత్యలు, వేధింపులు పెరుగుతున్నాయని ఉద్యోగాలు, విద్య, ఆరోగ్యం, భద్రత వంటి రంగాల్లో మహిళలు ఇంకా వెనుకబడి ఉన్నారన్నారు. గ్రామీణ మహిళలు, కార్మిక మహిళలు, రైతు మహిళలు, గిరిజన మహిళలు మరింత తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శి కనకం సంధ్య మాట్లాడుతూ, మహిళా సాధికారత అంటే కేవలం సంక్షేమ పథకాల ప్రకటనలు కాదుని,మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను పూర్తిగా అమలు చేయడం, భద్రతను కల్పించడం, సమాన వేతనం ఇవ్వడం, రాజకీయాల్లో సమాన ప్రతినిధిత్వం కల్పించడం, విద్యాఆర్థిక అవకాశాలను పెంచడం నిజమైన సాధికారత అన్నారు .అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా సమాజం మొత్తం పోరాటం చేయాలని,మహిళల రాజ్యాంగ హక్కులను పరిరక్షించేందుకు, సమానత్వ సమాజ నిర్మాణం కోసం మహిళలు, యువత, ప్రజాసంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.మహిళా స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం కోసం జరిగే పోరాటాలకు మేము పూర్తి మద్దతు తెలుపుతున్నాము అని,రాజ్యాంగ హక్కులు అమలైనప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని మహిళల హక్కులు ప్రజాస్వామ్య రక్షణ! సమానత్వ సమాజం కోసం మహిళల ఐక్యత అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కనకం. సంధ్య,జిల్లా సహాయ కార్యదర్శి మార్త.సుధ, జిల్లా కమిటీ సభ్యులు జెట్టి రేణుక, పెండ్యాల లలిత, ఈక.యమున, ఎం లలిత, కే పుల్లమ్మ, ఎండి కైసర్, ఎస్కే ఆశ, చీర దుడ్డు కోమల, చీర శాంత, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో మహిళా మూర్తులకు సన్మానం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 08, తెలంగాణ పత్రిక

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యం లో మహిళా మూర్తులకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా విచ్చేసిన ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశం గొప్ప దేశంగా మహిళామూర్తులను గౌరవిస్తూ భారతమాత గోమాత గంగా మాత అని మహిళలకు ఉన్న గౌరవం గుర్తుచేసే విధంగా సనాతన ధర్మంలో మహిళలు గౌరవించడం ఆనవయిథీ అన్నారు పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ మహిళా మూర్తులు లేనిదే ఈ ప్రపంచం లేదు భూమాత కు ఉన్న సహనంతో ఇంటిని ఎల్లదీసే బాధ్యత తో ఉన్న మహిళలను ఈ ఒక్కరోజే కాకుండా మహిళను తల్లిగా చెలిగా భార్యగా మనకు సేవలందించే సహనం కలిగిన మహిళలను ప్రతిరోజు గౌరవించుకోవాలని హీతవు పలికారు ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ మామిండ్ల అమర్ల లక్ష్మీరాజశీ చిన్న ముత్యం వశీగళ శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ నాయకులు సంటి అంజిబాబు రేగుల మల్లికార్జున్ డాక్టర్ వెంకన్న బిల్ల కృష్ణ శంకర్ జవాజి శేఖర్ సగ్గు రాహుల్ బుర్ర మనీష్ తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉమెన్ వాలీబాల్ ప్లేయర్స్‌కు ఆహ్వానం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 08, తెలంగాణ పత్రిక

మినీ స్టేడియంలో ఉమెన్ వాలీబాల్ ప్లేయర్స్‌ను మరియు ఇతర బాలికలను ఆహ్వానించి మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బాలికలకు క్యారం, చెస్, షటిల్ బ్యాట్మెంటన్ వంటి రిక్రియేషన్ గేమ్స్ క్రీడా కార్యక్రమాలు ఆడిపించడం జరిగింది.ఇందులో పాల్గొన్నటువంటి బాలికలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్పీచ్ ఇవ్వడం జరిగింది.ఇందులోపాల్గొన్నటువంటి బాలికలకు మహిళా మనుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం, అదేవిధంగా మరియు క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్ చేతులమీదుగా కూడా బహుమతి ప్రధానం చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమానికి క్రీడల శాఖ సిబ్బంది కోచ్‌లు బాలికలు అందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాందాపూర్ పాఠశాలను విజిట్ చేసిన సంగమేశ్వర్ పటేల్



తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్: మార్చ్ 8:న్యూస్

తన ఊరి పాఠశాల యోగక్షేమాలను దగ్గరుండి విద్యార్థుల యొక్క మంచి చెడులను విద్య విధానాలను విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సౌకర్యాలను, మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి వారి యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులకు తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరడం జరిగింది. సంగమేష్ పటేల్ గారు మాట్లాడుతూ మా ఊరి విద్యార్థులు విద్యలో, ఆటలొ విద్యార్థులు ముందంజలో ఉండే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని సంగమేష్ పటేల్ గారు కోరడం జరిగింది.

## తడి పొడి చెత్త వేరు చేయాలి: సర్పంచ్ పండుగ సునిత తిరుపతి

ఇల్లంతకుంట మార్చి 8 తెలంగాణ పత్రిక



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జంగంరెడ్డిపల్లి గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పండుగ సునిత తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామ అభివృద్ధి కోసం ప్రజలంతా సహకరించాలని కోరారు. ఇంటింటా చెత్తను తడి, పొడి గా వేరు చేసి ఇవ్వడం ద్వారా గ్రామం పరిశుభ్రంగా ఉండటంతో పాటు పర్యావరణానికి కూడా మేలు జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ, గ్రామ కార్యదర్శి మధు, ఉప సర్పంచ్ మల్లమారి శ్రీనివాస్, వార్డు సభ్యులు వెంకన్న, సాయి, సాహితి, పద్మ, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, మాధవి, గ్రామ మహిళలు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## ఇబ్రహీంపూర్ గ్రామంలో తడి. పొడి. చేత పై అవగాహనా



చేగుంట మర్చి 08 (తెలంగాణ పత్రిక )

మెదక్ జిల్లా చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో తడి పొడి చెత్త మీద గ్రామ ప్రజలకు పరిశుభ్రత గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లొ గ్రామ సర్పంచ్ కోమల జ్యోతి రాంరెడ్డి ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్ గ్రామ.సెక్రటరీ చంద్రశేఖర్ వార్డు సభ్యులు.వడ్ల రాజ్. ఎగ్గడి నవీన్. నిల నర్సిములు. మరియు. నిల స్వామి.కుమ్మరి రాజు. ఈదా మల్లేష్.గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి జిల్లా కలెక్టర్ అంకిత్.




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 8

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట/దుగ్గొండి/ మార్చి 8 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలం మల్రెపల్లి గ్రామానికి చెందిన బత్తిని కవిత-బుచ్చయ్య యాదవ్ దంపతుల కూతురు స్వాతి-శ్రావణ్ కుమార్ వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షులు చుక్క రమేష్ గౌడ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ వొలిగి నరసింహారావు, నియోజకవర్గ నాయకులు మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



పరకాల/గీసుకొండ/ మార్చి 8 తెలంగాణ పత్రిక

గీసుకొండ మండల కేంద్రానికి చెందిన తాటికొండ విమల మహిళ అనారోగ్యంతో మరణించగా , అంత్యక్రియల ఖర్చుల సహాయార్థం గీసుకొండ గ్రామ శ్రీమంతుడు పెగళ్లపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి రూ5000/-ల ఆర్థిక సహాయాన్ని పంపగా అట్టి నగదును మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి కూడా మరొక రూ5000/-ల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుమారునికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గీసుకొండ సోషల్ సర్వీస్ టీం ప్రతినిధులు కర్ణకంటి రాం మూర్తి, ముల్క సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి దౌడు భరత్, స్థానిక పెద్దలు చాడ సంజీవరెడ్డి, బోడకుంట్ల కుమారస్వామి,కందికొండ మొగిలి,కర్ణకంటి సత్యనారాయణ, బ్రహ్మాచారి, కోటి, బెజ్జంకి బ్రహ్మయ్య, బిక్షపతి ఆచార్యులు, పోలీసు బాబూరావు, తాటికొండ నరేందర్, శంకర్ , వేముల నరేందర్ రెడ్డి చినగారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజం కోసం పోరాడుదాం





- మహిళల ఉపాధిని దెబ్బతీసే వి.బి.జి. రామ్ జీ పథకాన్ని వ్యతిరేకించండి.
- రిజర్వేషన్ లో గెలిచిన మహిళ మణులు కేవలం పేపర్ సంతకానికే పరిమితం కాకూడదు.
- కోడిపుంజుల లక్ష్మి పిఓడబల్యూ రాష్ట్రనాయకురాలు పిలుపు.

గోదావరిఖని మార్చి 8(తెలంగాణ పత్రిక ప్రతినిధి ).

అంతర్గాం మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవము సందర్భంగా సదస్సు ఎక్లాస్ పూర్ గ్రామ సర్పంచ్ కామ్రేడ్ జూపాక మమత, అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకురాలు కోడిపుంజుల లక్ష్మీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా పోరాట దినం మార్చి 8 అంటే దీనికి కొంత ప్రాధాన్యత ఉన్నది. ఒక ఒక చారిత్రా చారిత్రాత్మక పోరాటాల నేపథ్యం ఉన్నది. కానీ ఇదోక పండుగ కాదు. సంబరాలు, సన్మానాలు చేసుకోవడం అంతకంటే కాదు. న్యూయార్క్ నగరంలో పరిశ్రమలలో పని చేసే మహిళా కార్మికులు పని గంటల తగ్గింపుకు, శ్రమదోపిడికి వ్యతిరేకంగా వేతనాల పెరుగుదల కోసం పోరాడి హక్కులు సాధించుకున్న రోజు. హక్కుల సాధన కోసం మహిళలు రక్తతర్పణలు చేసిన రోజు. జరుపుకోవాలని మార్చి 8న “ ప్రపంచ మహిళల పోరాట దినంగా ” సంవత్సరం కోపెన్హెగెన్‌లో జరిగిన మహా సభలో జర్మనీ కమ్యూనిస్టు నాయకురాలు క్వారా జెట్కిన్ ప్రతిపాదించి ఆమోదింపచేసినారు అని ఈ మధ్యకాలంలో మహిళా రిజర్వేషన్ స్థానాల్లో గెలిచిన చోట మహిళా ప్రతినిధులను కేవలం సంతకాలకే పరిమితం చేస్తున్న పరిస్థితి ఉన్నది. అధికారిక కార్యక్రమాల్లో కూడా వారి కుటుంబ సభ్యుల ఆధిపత్యం కనబడుతున్నది మహిళా రిజర్వేషన్లు గౌరవించవలసిన బాధ్యత పాలకులపై ఉన్నది. మహిళల్లో అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కేవలం పుస్తకాల ప్రజాప్రతినిధులుగా మార్చకుండా విధాన నిర్ణయాల్లో సైతం మహిళలు భాగ స్వామ్యం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము మోడి అధికారములోకి వచ్చిన తర్వాత దేశంలో కార్మిక వర్గం, ప్రజలు, మహిళల సమస్యలు మరింతగా పెరిగినాయి. వీరి హక్కులపై దాడికి పూనుకున్నది. కార్మిక చట్టాలను రద్దుచేసినది. నాలుగు లేబర్ కోడ్స్ మార్చి హక్కులను హరించి వేసింది. వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, అసంఘటిత రంగాలలో దాదాపు 50% మంది మహిళలు పని చేస్తున్నారు. వీరికి ఉద్యోగ, ఉపాధి భద్రత లేదు. వేతనాలలో కూడా వివక్షతను ఎదుర్కొంటున్నారు. సుప్రీంకోర్టు ఎన్ని ఆదేశాలు ఇచ్చిన పాలకులు అమలు చేయడం లేదు.గత 10 సం॥రాలుగా బి.జె.పి. మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నేపథ్యమే మహాత్మగాంధీ ఉపాధి హామీ చట్టం పేరును మార్చడం. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా వి.బి.జి. రాంజీ పథకాన్ని పార్లమెంట్లో ఆమోదించినది. ఉపాధి హామీ చట్టాన్ని ఎందుకు రద్దు చేశామంటే లోపాలు ఉన్నాయని పాలకులు సమర్థించుకుంటున్నారు. లోపాలు ఉంటే సరిచేయాలని కానీ, రద్దు చేయడం పరిష్కారం కాదు. ఉపాధి హామీ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని పని దినాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నాము .ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి పార్టీ జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న పెద్దంపేట్ గ్రామం మాజీ సర్పంచ్ మార్త రాధ, ఎక్లాస్ పూర్ గ్రామ వార్డ్ సభ్యులు స్వరూప కోట మాధవి అరుణోద కళాకారుడు పెండ్యాల ఓదెలు పెండ్యాల లక్ష్మీ లతో పాటు 50 మంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన మహిళల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 08,(తెలంగాణ పత్రిక)

ఆరోగ్యవంతమైన మహిళల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం రూపొందుతుందని, ఈ క్రమంలో 14 సంవత్సరాల వయసు నుండి 15వ సంవత్సరంలో ఉన్న బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో గల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ వేదవ్యాస్ అధికారులతో కలిసి హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో 14 సంవత్సరములు నిండిన బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో తల్లిదండ్రులకు పాఠశాలలలో ఉపాధ్యాయుల ద్వారా, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని, గర్భాశయ, ముక్కు ద్వారా క్యాన్సర్లను రాకుండా వ్యాక్సిన్ ఉపయోగపడుతుందని తెలిపారు. వ్యాక్సిన్ తీసుకోవడం వలన ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముందస్తు చర్యలలో భాగంగా ఈ వ్యాక్సిన్ పిల్లలకు ఇవ్వడం వలన రేపటి తరాలు బాగుంటాయని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలను భాగస్వామ్యులను చేయడం జరుగుతుందని, జిల్లాలో 8 వేల 150 మంది పిల్లలకు వ్యాక్సిన్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగినదని, జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల



మాతా శిశు ఆసుపత్రి, బెల్లంపల్లి, లక్షెట్టిపేట్, చెన్నూర్ లలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని తెలిపారు. నస్పూర్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా మైనారిటీ సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులు 30 మందికి వ్యాక్సినేషన్ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని, విద్యార్థుల వివరాలు క్లబ్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం కార్యక్రమం సంబంధిత గూడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు బాలాజీ, ఆర్ ఎం ఓ లు భీష్మ, శ్రీధర్, డిపిఓ ప్రశాంతి, ఆర్ఎస్ పద్మ, అల్లాడి శ్రీనివాస్, కాకిరాల వెంకటేశ్వర్లు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, స్థానిక కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది





- చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల ప్రతినిధి, మార్చి 08, (తెలంగాణ పత్రిక ):

జగిత్యాల పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మెప్మా సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని అన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం వంటి కార్యక్రమాలు మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అలాగే జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో మహిళల ఆరోగ్యం, పరిశుభ్రత, సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పలు కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లు, మహిళ కార్మికులు, మున్సిపల్ మహిళా ఉద్యోగులు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులను చైర్‌పర్సన్ ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం. స్పందన, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, కార్మికులు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎట్టాకేలకు! అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న అటవీ శాఖ అధికారులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 08. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం అటవీ ప్రాంతంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను, గూడూరు అటవీ శాఖ అధికారులు ఎట్టకేలకు! పట్టుకున్నారు. ప్రతి రోజు అటవీ ప్రాంతంలో అటవీ సంపద కొల్లగొడుతూ డబ్బుల సంపాదనే ధ్యేయం గా పెట్టుకొని, కొంతమంది ఇసుక స్మగ్లర్లుగా తయారు అయ్యారు. అటవీ ప్రాంతంలో ఉండే ప్రభుత్వ సొమ్మును, ఒక ట్రాక్టర్ ఇసుకకు 6000 నుండి 8000 వరకు ఈ స్మగ్లర్లు కాంట్రాక్టర్లకు విక్రయిస్తున్నారు.

ఎట్టకేలకు పట్టుకున్నా అధికారులు?

అటవీ ప్రాంతంలో ఇసుక రవాణాకు కొంతమంది అధికారులు ఇస్మగ్లర్లకు అండదండలు అందించడంతో ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవడానికి, జిల్లా అధికారులు అనేక ఇబ్బందులకు గురయ్యేవారు. ఇసుక ట్రాక్టర్ రవాణా గురించి మండల స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వడంతో, వారు చూసి చూడనట్లు ఉండి వదిలేసేవారు. జిల్లా స్థాయి అధికారులకు పక్కా సమాచారం ఇవ్వడం ద్వారా, జిల్లా స్థాయి అధికారులు గూడూరు అటవీ ప్రాంతానికి చేరుకోక మునుపే, వారు వచ్చే సమాచారం ఇక్కడి అధికారులు స్మగ్లర్లకు చేరవేసేవారు. వారికి అనుకూల పరిస్థితులు ఉండడంతో ఇసుక స్మగ్లర్లు చాకచక్యంగా తప్పించుకునేవారు.

5000/- రూపాయల సీ ఫీజ్ తో వదిలిపెట్టినా?

అటవీ ప్రాంతంలో ప్రతిరోజు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ, ఒక్కో ట్రాక్టర్ 6000 నుండి 8 వేల వరకు రోజూ మూడు ట్రాక్టర్ల ద్వారా 25 వేల రూపాయలు సంపాదిస్తున్న ఇసుక స్మగ్లర్లకు అటవీ శాఖ వారు విధించే, సీ ఫీజ్ అదృష్టంగా, వారి పాలిట వరంగా మారింది. కొంతమంది పార్టీ నాయకుల అండదండలు, మరికొంతమంది విలేకరుల సహాయం, ఈ స్మగ్లర్లకు కొండంత అండగా, వారి పాలిట వరంగా మారింది. అటవీశాఖ అధికారులకు ప్రలోభపెడుతూ, సీ ఫీజ్ పేరుతో మూడు నుండి ఐదు వేల రూపాయల నగదును వెచ్చించి, పట్టుకున్న ట్రాక్టర్లు మళ్ళీ బయటికి తీసుకు వస్తున్నారు. ఇదే అలుసుగా




తీసుకొని మండలంలో అక్రమ ఇసుక రవాణా చేయుటకు మొగ్గుచూపుతూ... స్మగ్లర్లు ఎక్కువగా తయారయ్యారు. సీ ఫీజ్ పేరుతో పట్టుకున్న ఇసుక ట్రాక్టర్ లను వదిలి పెడతారా? లేదా సీజ్ చేస్తారా...? ఈ విధంగా చేయడంతో అటవీ ప్రాంతం ఎడారిగా మారి, భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం తప్పదని తెలిసినా? ఇసుక స్మగ్లర్ల దందాదారులకు అటవీశాఖ అధికారులు అండదండలు అందించడం దురదృష్టకరమని, ఇలాంటి అధికారుల పై ఆటవీ శాఖ ఉన్నతాధికారులు కఠినమైన చర్యలు తీసుకోకపోవడానికి గల కారణం ఏమిటి? ఇదంతా వీరికి కూడా తెలిసే ఈ ఇసుక స్మగ్లింగ్ దందా,! కొనసాగుతున్నదా? అలా కాకుంటే వారిపై కఠినమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?. పలు అనుమానాలకు తావిస్తున్నది?. ఇప్పటినుండైనా ఈ ఇసుక స్మగ్లింగ్ దందాలు అరికడతారా? లేదా? నామమాత్రంగానే ఈ ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నారా? ఇప్పటికైనా అటవీశాఖ జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఇలాంటి ఇసుక స్మగ్లర్ల దందా కొనసాగకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, ఇసుక స్మగ్లర్ల దందాను అరికట్టాలని, గూడూరు మండల ప్రజలు అటవీ శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కామారెడ్డి, మార్చి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ జిల్లా కన్వీనర్ అర్చన మాట్లాడుతూ రోజు రోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని దానికి అనుగుణంగా కార్యక్రమాన్ని రూపొందించుకొని ముందుకు పోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆమె అన్నారు. మహిళలకు అనేకమైన చట్టలు వచ్చినప్పటికీ రోజుకో మహిళా మిస్సింగ్ అవడం సిగ్గుచేడానే పాలక ప్రభుత్వాలు మహిళల పట్ల చిత్తశుద్ధి లేకనే ఈ అఘాయిత్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చే గౌరవాన్ని మహిళల కోసం ప్రత్యేక పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్




అర్చన నాయకులు కాశవ్వ అరుణ లక్ష్మి అనసూయ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల జీజీ హెచ్‌లో హెచ్ పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం





- మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు: కలెక్టర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 08, తెలంగాణ పత్రిక

జిల్లాలోని 14 నుంచి 15 ఏండ్ల వయసులోపు బాలికలకు హెచ్ పీ వీ (హ్యూమన్ పాపి లోమా వైరస్) వ్యాక్సిన్ వేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. గర్భాశయ క్యాన్సర్ నివారించేందుకు హెచ్ పీ వీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. గర్భాశయ క్యాన్సర్ నివారించేందుకు 14సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల లోపు బాలికలకు అనగా (ఏప్రిల్1 తేదీ 2011- మార్చి31 తేదీ 2012 మధ్య పుట్టిన) పలువురికి వ్యాక్సిన్ లు వేశారు. అనంతరం వారికి వాక్సినేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గర్భాశయ క్యాన్సర్ నివారించేందుకు 14 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలోపు బాలికలకు ఆడపిల్లల తల్లిదండ్రులు బాధ్యత వహించి హెచ్ పీ వీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని పిలుపు ఇచ్చారు. జిల్లాలో 3, 773 మంది బాలికలను గుర్తించారని, బాలికల తల్లిదండ్రులు గుర్తింపు కార్డుతో వచ్చి వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి, వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి, ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ పంపిణీ మొదలు పెట్టామని తెలిపారు.

మహిళా దినోత్సవ వేడుకలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, డీఎం హెచ్ ఓ రజిత, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లాలలో ఘనంగా ఇఫ్తార్ విందు: మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన వేడుక

తెలంగాణ పత్రిక : మార్చ్ 8 బోధన్ మండలం:

బోధన్ మండలంలోని బెల్లాల గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు మసీదు వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్ రమావత్ రాజు మరియు ఉపసర్పంచ్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఈ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమావత్ రాజు మాట్లాడుతూ.. గ్రామంలోని మైనార్టీ సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం సోదరులకు సర్పంచ్ ఉప సర్పంచ్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ ముస్లిం సోదరులు అనీఫ్, రఫీక్, నవాజ్, ఇర్ఫాన్, జకీర్ సహా పలువురు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఉపవాస దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మల్లేష్, గ్రామ పెద్దలు బుర్రి లక్ష్మణ్, శ్రీనివాస్, నీలకంఠం గౌడ్, రతన్ రాజు, లింగం, రూప్ సింగ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మహిళా పోలీసులకు సన్మానం..

- ఎస్సై రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 08, తెలంగాణ పత్రిక

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుళ్లు హేమలత,మమత హోంగార్డు అనసూయ లను ఎస్ఐ కే.రాహుల్ రెడ్డి శాలువాలు కప్పి సన్మానించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా అధికారులు తమ పూర్తి శక్తి సామర్థ్యాలతో విధులు నిర్వహిస్తూ తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ విధులు, రైటర్, సైబర్ వారియర్స్ మరియు పాఠశాలలో షీ టీమ్స్ ద్వారా సైబర్ క్రైమ్ లపై అవగాహన కార్యక్రమాలు ముఖ్యమైన బందోబస్తు బాధ్యతలను మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది సమర్థంగా నిర్వహిస్తున్నారని అన్నారు. గృహహింస, వైవాహిక వివాదాల వంటి కేసుల్లో బాధిత మహిళలకు కౌన్సిలింగ్ అందిస్తూ మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపినారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే పిఎస్ఆర్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 08,(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల నియోజకవర్గం లోని లక్షెట్టిపేట, దండేపల్లి మండలానికి చెందిన పలువురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయానిది చెక్కులను ఆదివారం మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి అందజేశారు. దండేపల్లి మండలానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు 2 లక్షల 57వేలు రూపాయలు, లక్షెట్టీపేట్ మండలానికి చెందిన నలుగురికి 1 లక్షా 26 వేల రూపాయల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట్ మున్సిపల్ కమిషనర్ కలగుర విజయ్ కుమార్, చైర్మన్ దొంత అంజలి - నర్సయ్య, వైస్ చైర్మన్ మోత్కూరు రాజేశ్వరి - వెంకటస్వామి గౌడ్, లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్, వైస్ చైర్మన్ ఆరీఫ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పత్రిక వార్తకు స్పందన

- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు


తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
www.telanganapatrika.in
05 Mar 2026 - Page 11

మరుగుదొడ్లకు కనీస వసతుల కరువు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణలో డోరు లేకపోవడంతో మహిళలు మలమూత్ర విసర్జనకు ఇబ్బంది పడుతున్నారు పంచాయతీ అధికారులు పాలకవర్గం పట్టించుకోవడం లేదంటూ మార్చి 4వ తేదీన తెలంగాణ పత్రికలో వచ్చిన వార్తకు 76 గంటలలోనే అధికారులు పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కరించారు నిజాన్ని నిర్భయంగా రాసిన తెలంగాణ పత్రికను స్థానికులు అభినందిస్తూ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ పత్రిక పనిచేస్తుందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



## చొప్పదండి విజయ్‌కు 10 వేలు ఆర్థిక సహాయం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 08, తెలంగాణ పత్రిక

చొప్పదండి గ్రామానికి చెందిన గుండేటి విజయ్ హైదరాబాద్‌లో ప్రమాద వశాత్తు యాక్సిడెంట్‌లో మరణించగా, సామాజిక వేత్త తుడి లచ్చన్న దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి.. 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లవకుమార్, తదితరులు, తుడి లచ్చన్న యువ సేన సభ్యులు పాల్గొన్నారు

## ఖాజాపూర్ లో తడి చెత్త. పొడి చెత్త . పైన గ్రామ ప్రజలకు అవగాహన. కార్యక్రమం



మెదక్ జిల్లా. చిన్న శంకరంపేట మార్చ్ 8 (తెలంగాణ పత్రిక)

చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ లో తడి పొడి చెత్త పైన గ్రామ సర్పంచ్ మన్నే బాలస్వామి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు వీధి వీధి తిరుగుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఉంచాలని రోజు ఉదయాన్నే గ్రామపంచాయతీ చెత్త సేకరణ చేస్తామని దయచేసి చెత్త రోడ్ల పైన వేయకండి అని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజల సహకారం మరియు పాలకవర్గ సహకారంతో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్నె బాలస్వామి ఉప సర్పంచ్ పెద్ద అక్బర్ . పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్. కారోబార్ జగన్ వార్డు సభ్యులు బాలయ్య. దేవేందరు. నరేష్. రామకల. మంజుల. జాకీర. సబిత. హేమలత.శేఖరు రెడ్డి. గ్రామస్తులు అక్బర్.పోచయ్య పాల్గొన్నారు.

## కాచాపూర్ బస్టాండ్లో పరిశుభ్రత కార్యక్రమం




కామారెడ్డి ,మార్చి 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాభిక్కనూర్ మండలం కాచపూర్ గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పాలమాకుల జ్యోతి సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ దశరథం, పాలకవర్గ సభ్యులు చీపుర్లు పట్టి బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేశారు. బస్టాండ్ వద్ద పేరుకు పోయిన చెత్తను తొలగించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజలకు శుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్స్: మహిళలకు జరుగుతున్న అన్యాయం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 08, తెలంగాణ పత్రిక

ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా, మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై, వివక్షపై మాట్లాడాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా మహిళ ఆరోగ్యానికి సంబంధించిన అతి పెద్ద సమస్య పబ్లిక్ టాయిలెట్స్. బస్టాండ్లో ఉన్న టాయిలెట్స్ లో పురుషులకు ఉచితం, అదే మహిళలకు డబ్బులు కట్టి వెళ్లాలి. అక్కడ ఉన్న వారు అసలు మహిళలను గౌరవించరు.మహిళల ప్రస్తుత దుస్థితి పై ఇప్పటికీ ఏ మహిళా సంఘాలు కానీ ఏ మహిళా గాని బహిరంగంగా మాట్లాడలేరు.సరైన సమయంలో వాష్ రూమ్ కి వెళ్లకుండా ఉండడం వల్ల మూత్ర సంబంధిత మరియు గర్భ సంబంధిత వ్యాధులు వచ్చి అనారోగ్య పాలు అవుతున్నారు.మహిళలు వారి గొంతును వినిపించాలి. ప్రభుత్వానికి చేరేలా మార్పు వచ్చేవరకు పబ్లిక్ టాయిలెట్స్: మహిళలకు జరుగుతున్న అన్యాయం అన్నారు. టి స్వప్న, యోగా అండ్ కరాటే మాస్టర్, రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల

## కృషి విజ్ఞాన కేంద్రం “కృషి“ ప్రోత్సహాము వల్లే రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు







**– ఆహార ప్రాసెసింగ్ ల్యాబ్,రైతు వసతి గృహం, ప్రారంభము**

**– భారత హోం వ్యవహారాల సహాయ మంత్రి,బండి సంజయ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 08 మార్చి

సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించడంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రథమ స్థానంలో ఉందని భారత హోం వ్యవహారాల సహాయ మంత్రి,బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కౌడిపల్లి మండలం కృషి విజ్ఞాన కేంద్రం–మెదక్ (తునికి) నందు ఆహార ప్రాసెసింగ్ ల్యాబ్, రైతు వసతి గృహం, ప్రారంభోత్సవ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్,DARE కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్ , అఖిల భారతీయ కార్యకారని సదస్య భాగయ్య, ఇతర ప్రముఖులు ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి భారత హోం వ్యవహారాల సహాయ మంత్రి,బండి సంజయ్ పాల్గొన్నారు. ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జీవ నియంత్రణ ప్రయోగశాలను పరిశీలించారు. అనంతరం ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ ను శిలాఫలకం ఆవిష్కరించి, ప్రారంభించారు ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ లో పరికరాల పనితీరు ల్యాబ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు తదుపరి కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న వివిధ పంటలను, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ఎగ్జిబిషన్లను పరిశీలించారు. అనంతరం మొక్క నాటారు. కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో భారత హోం వ్యవహారాల సహాయ మంత్రి,బండి సంజయ్ కుమార్ మాట్లాడారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.సేంద్రీయ వ్యవసాయ రంగంలో రైతులను తయారు చేయడం ఏకలవ్య ఫౌండేషన్ ముందు చూపుతో వ్యవహరిస్తుందని అన్నారు. కేవీకెలో రైతులకువసతిగృహం కట్టడం మంచి ఆలోచన అని.. ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం అద్భుతం అని పేర్కొన్నారు 200 గ్రామాల ప్రజలు ఏడుగురు సైంటిస్టులు ఇక్కడ పనిచేయడం మామూలు విషయం కాదని వెల్లడించారు.రైతులకు ఏ కష్టమైనా ఏ ఇబ్బందున్న వారి సమస్యల పరిష్కారం కోసం కేవీకే ముందుకు వస్తుందన్నారు.రైతుకు వ్యవసాయానికి అనుబంధం కృషి విజ్ఞాన కేంద్రం పనిచేస్తుందని చెప్పారు.మంచి విద్యార్థులను తయారు చేస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం కృషి విజ్ఞాన కేంద్రం కృషి చేస్తుంది అని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించాలని ఆలోచనతో ముందు చూపుతో వ్యవహరిస్తుందన్నారు.రైతు కూలీల కొరతను తీర్చడానికి డ్రోన్‌ల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటుందన్నారు. రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందని చెప్పారు.దేశవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని ఈ సందర్భంగా వెల్లడించారు.రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసే మోడీ కళా నెరవేరుతుంది అని అన్నారు. ఈ దేశా సనాతక ధర్మాన్ని కాపాడుకుంటున్నటే మన ఆరోగ్యాన్ని మన వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.దలారి వ్యవస్థ పోవాలనే ఉద్దేశం తో 7,000 కోట్ల రూపాయలతో 10,000 తయారు చేశారని చెప్పారు.రైతే రాజుగా తయారు కావాలి అనే ఉద్దేశంతోనరేంద్ర మోది రైతులను ఒక వేదిక మీద తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటుంది అన్నారు.బడ్జెట్ లో వ్యవసాయనికి దాని అనుబంధ రంగాలకు అదనంగా 5% కేటాయించిందని వెల్లడించారు.కిసాన్ సమ్మాన్ నిది,భూసార పరీక్షలు. కిసాన్ క్రెడిట్ కార్డులు రైతు సంక్షేమం కోసం కేంద్రం ఇస్తోందన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు ఇస్తుందని కేవలం పావలా వడ్డీ కడితే సరిపోతుందని చెప్పారు.అనేక విషయాల్లో కేంద్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉండే ప్రయత్నం చేస్తుందన్నారు. కెవికె,ఏకలవ్య ఫౌండేషన్ సంస్థలని రైతులకు అందుబాటులో ఉంటూ కొత్త కొత్త ఆలోచన కల్పిస్తున్నాయని సైంటిస్టులను తీసుకువచ్చి రైతులను శాస్త్రవేత్తలుగా తయారుచేసే ప్రయత్నం చేస్తుందన్నారు సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ లు వచ్చి వ్యవసాయం చేసే విధంగా మన సంస్థలు ప్రయత్నం చేస్తున్నాయి అని చెప్పారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ అందరికీ మెతుకులు పెట్టిన జిల్లా మెతుకు సీమ. అని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆర్గానిక్ వైపు పరిగెడుతున్నారు ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే సంస్థ కెవి.కె అన్నారు రైతులు ఏ రకమైన పంటలు పండిస్తే భవిష్యత్తు బాగుంటుందో కెవికెల ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. రసాయన అవసరం లేకుండా సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను మళ్లించే ప్రయత్నం చేస్తుందని, రైతన్నలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచినా సంస్థ కేవీకే. అని కొనియాడారు. ప్రకృతిని విధ్వంసం చేసి జీవవైవిధ్యాన్ని దెబ్బతీసి ఇంకేదో సాధిస్తాం అనుకుంటే పొరపాటే. అని అన్నారు.ప్రతి ఒక కుటుంబంలో ఒకరు క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రతి ఒక్క సమావేశంలో ప్లాస్టిక్ నిషేధం చేద్దామని ముక్తకంఠంగా చెబుతున్నామని , ప్లాస్టిక్ను పూర్తిగా నిషేధించడానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు నిత్య జీవితంలో ప్లాస్టిక్ భాగం అవుతుంది ప్లాస్టిక్. దైనందిన జీవితంలో వాడమని . అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రోజు మా ఇంట్లోకి ప్లాస్టిక్ రానివ్వమనిమహిళలు ప్రమాణం చేయాలన్నారు. ఇంటి మీద ఉన్న దాబాలలో ఇంటి ముందు ఉన్న పెరటి లో మొక్కలు నాటుకోవాలని ఇండ్లపై సోలార్ ప్లేట్లు పెట్టుకొని విద్యుత్తు ఉపయోగించుకోవాలన్నారు. ఇరాన్ యుద్ధం వలన గ్యాస్ సీలిండర్ ధర పెరిగిందని,మన ఇంటి దగ్గర బయో గ్యాస్ ను ఉత్పత్తి చేసుకోవాలన్నారు. ఎలాంటి యుద్ధాలు వచ్చినా గ్యాస్ కోసం ఆందోళనా చెందాలిసినా అవసరం ఉండదన్నారు. ఎలక్ట్రిక్ సిఎన్ శ్రీజి వాహనాలు వాడటం వల్ల చమూర్ నిల్వలు లేవని భయపడాల్సిన అవసరం ఉండదని చెప్పారు.ప్రతి రైతు తానే తనకు అవసరమైన పెరటిలో పశువుల పెంపకంతో పాటు కూరగాయల సాగు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరు సేంద్రవైపు అడుగులేస్తూ దేశాన్ని సేంద్రియ వైపు నడిపించాలి. సేంద్రియ వ్యవసాయం వైపు నడిపిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ మంగీలాల్ జాట్ సెక్రెటరీ డి ఏ ఆర్ ఈ మాట్లాడుతూ వికసిత్ భారత్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందని, ఆ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. వ్యవసాయ రంగంలో మరింత సాంకేతికత గ్రామాలకు అందాలని చెప్పారు. వికసిత్ భారత్ వెలిగిపోతు ఒదన్నారు. అఖిల భారతీయ కార్యకరణి సదస్య( తీంం) భాగయ్య.. మాట్లాడుతూ రాజకీయాలు పక్కన పెట్టి మన గ్రామాలు అభివృద్ధి చేయాలన్నారు. అందరం కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలని చెప్పారు..ఈ ల్యాబ్ కోసం్ఘు కంపిని సహాయం చేసిందని వెల్లడించారు. రైతులు రెండో పంట వరి వేయ కూడదు వరి వేస్తే కష్ట పడలిసిన అవసరం లేదని రైతులు ఆలోచన భిన్నంగా ఉందన్నారు.రెండో పంట నుండి రైతులు మారాలని నేటి దైనందిక జీవితంలో పసుపు, కారంతో పాటు ప్రతిది కల్తీ ఉందన్నారు. సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపితే మన ఆరోగ్యాలు ఎంతో బాగుపడతాయన్నారు. ఉగాది నుండి భూమి సుపోషణ అనే కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో దేవాలయం వద్ద చేయాలన్నారు.ఆవు పెడతో ఆవు మూత్రం తో భూమి ని కాపాడాలని చెప్పారు. పశువుల ఎరువు,ఆవు మూత్రం ద్వారా డబ్బు వస్తుందని అన్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కృషి విజ్ఞాన కేంద్రం పనిచేస్తుందని తునికి కేంద్రంగా కృషి విజ్ఞాన కేంద్రం ఉండటం మన అదృష్టం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 16 కృషి విజ్ఞాన కేంద్రాలు ఉంటే ఒక కృషి విజ్ఞాన కేంద్రం మనం మెదక్ జిల్లాలో ఉందన్నారు. అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం గొప్పతనాన్ని కొని ఆడారు చివరిగా జీవ నియంత్రణ ప్రయోగశాల పుస్తక ఆవిష్కరణ నిర్వహించిన అనంతరం ముఖ్య అతిథులను శాలువాలు మెమొంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,. శ్రీ. దేవ్ కుమార్ కుమార్, డీఏవో, మెదక్. కౌడిపల్లి మండల వ్యవసాయ అధికారి స్వప్న, టాటా కెమికల్స్, ముంబై రాజీవ్ రత్న, ప్రిన్సిపల్ సైంటిస్ట్, ATARI`X హైదరాబాద్. డాక్టర్ భాస్కరన్, సైంటిస్ట్, అటారీ–ఎక్స్ హైదరాబాద్ ప్రిన్సిపల్. డాక్టర్ ఏఆర్ రెడ్డి, EGVF డైరెక్టర్లు డాక్టర్ సి. మల్లా రెడ్డి ,రమేష్ గోరంట్ల జీ, డైరెక్టర్,చిట్టి బాలసుబ్రమణ్యం,ఎ.ఓంకార్ యాదవ్, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టులు , ప్రజా ప్రతినిధులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మీరు అబలలు కాదు సకల శక్తులు కలిగిన సబలలు

కామారెడ్డి , మార్చి 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మీరు అబలలు కాదు అని, సకల శక్తులు కలిగిన సబలలు అని కామారెడ్డి సబ్ డివిజనల్ ఏఎస్పి చైతన్య రెడ్డి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా పోలీసులకు నిర్వహించిన వైద్య శిబిరంలో ఆదివారం ఆమె మాట్లాడారు. పోలీస్ సిబ్బంది సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత అని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రత్యేక సంకల్పంతో మహిళా పోలీసులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని మహిళా అధికారులు, మహిళా సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళా శక్తిని గౌరవిస్తూ, విధి నిర్వహణలో నిరంతరం శ్రమించే వారికి నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆసుపత్రి, శ్రీ మెడికేర్ ఆసుపత్రి నిపుణులైన డాక్టర్ల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఈ మెగా వైద్య శిబిరం లో సుమారు 106 మంది మహిళా సిబ్బందికి అత్యాధునిక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ ఖాకీ యూనిఫామ్ ధరించిన ప్రతి మహిళా అధికారి సమాజానికి ఒక ధైర్యమని ఆమె కొనియాడారు. విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమిస్తూనే ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, తనకు ఏ కష్టం వచ్చినా ఒక పై అధికారిలా మాత్రమే కాకుండా, ఒక తోడబుట్టిన అక్కలా ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మహిళా శక్తికి ఆకాశమే హద్దు అని ఆమె పిలుపునిచ్చారు.

# శ్రామిక మహిళల ఉపాధి పై దాడులకు వ్యతిరేకంగా పోరాడాలి





**- మహిళలు సాధించిన హక్కులను కాపాడుకోవాలి : పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర నేత మంగ విజయ్**

కొత్తగూడెం, మార్చి 08 (తెలంగాణ పత్రిక):

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీలో కార్మిక మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన సదస్సులో ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంగ విజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రామిక మహిళల ఉపాధిపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళలు తమ పోరాట స్ఫూర్తితో సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకు సమిష్టిగా ముందుకు రావాలని అన్నారు. స్వతంత్ర భారత దేశానికి 79 సంవత్సరాలు అయినప్పటికీ మహిళల భద్రత, జీవన హక్కుల విషయంలో ఇంకా అనేక సమస్యలు కొనసాగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు గతంలో ఎనిమిది గంటల పని విధానం, ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనాలు వంటి కార్మిక హక్కుల కోసం తీవ్రంగా పోరాడారని, ఆ ఉద్యమాల ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా మార్చి 8ను శ్రామిక మహిళల పోరాట దినంగా గుర్తించారని తెలిపారు. ప్రస్తుతం కార్మికులకు అనుకూలంగా ఉన్న అనేక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడం వల్ల కార్మిక వర్గం ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న మహిళలకు ఉపాధి కల్పించే చట్టాలను నిర్వీర్యం చేసే విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. కొత్త టెండర్లు లేకపోవడం వల్ల కార్మికులకు ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని, కనీస వేతనాలు లేక చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, కొత్తగూడెం సింగరేణి ఉపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ మహిళా దినోత్సవానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని, ఆడపిల్లలను కూడా మగపిల్లలతో సమానంగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేటీఓ సాంబశివరావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, కొత్తగూడెం ఏరియా కార్యదర్శి ఎన్.సంజీవ్, మహిళా కార్మిక సంఘం నాయకులు రాపర్తి లక్ష్మి, మరియా, నాగమణి, సంధ్య, రాధా, నిర్మల, హుస్సేన్ బి. పద్మ, లక్ష్మి, శాంత, నరసింహ, కృష్ణ, రామకృష్ణ, భగవాన్, ఉపేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత బహుమతులు అందజేశారు.

# బీడీ కార్మికులకు “వెయ్యి బీడీలకు “పెరిగిన కరువు భత్యం, 05-50,పైసలు

**- బహుజన బీడీ కార్మికుల సంఘం అధ్యక్షులు సిద్ధ రాములు**

కామారెడ్డి ,మార్చి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



బీడీ కార్మికులకు వెయ్యి బీడీలకు అన్ని కలుపుకోని,268-31,పైసలు పెరిగిన కరువు భత్యం ఏప్రిల్ ,నుండి బీడీ యాజ మాన్యాలు, కార్మికులకు చెల్లించాల్సిగా ఆదివారం తెలంగాణ బీడీ యాజమాన్యం సంఘం కు వినతిపత్రం. తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు మాట్లాడుతూ ఆదివారం నిజామాబాదు జిల్లా కేంద్రం లో శివాజీ నగర్ లో ఉన్న తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ బీడీ యాజమాన్యం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర గాంధీ కి వినతిపత్రం అందజేసినారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు యస్ సిద్ది రాములులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు కార్మికుల అందరిని మన యూనియన్ సంఘటిత పరచి పోరాడిన ఫలితంగా కరువు భత్యం అగ్రిమెంట్,1994 సంవత్సరంలో సాధించుకొన్నాం, ఈ అగ్రిమెంట్ ప్రకారం బీడీ కార్మికులకు నిత్య అవసరాలకు ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రభుత్వం కరువు భత్యం పెంచుతుంది, మా కార్మిక సంఘాల తో చేసుకొన్న అగ్రిమెంట్ ప్రకారం 2025 జనవరి నుండి డిసెం బర్,2025,వరకు వినిమయ ధరల పెరుగుదల అనుగుణం గా,1913 పాయింట్ల నుండి 1968 పాయింట్ల పెరిగింది, అంటే,55,పాయింట్లు పెరిగిం ది, పాయింట్ కు 10,పైసలు చోప్పున కరువు భత్యం ఎణూ రూ,05-50,పైసలు పెరిగింది, ఈ పెరుగుదల ప్రకారం “వెయ్యి బీడీలకు“ అన్ని కలుపుకుంటే“ వెయ్యి బీడీ లకు“మొత్తం,268-31 పైసలు, చెల్లించాలి, ఈ అగ్రిమెంట్ ప్రకారం,మే, బీడీ ప్యాకర్లకు,నెలసరి ఉద్యోగుల కు, రోజు 05-50,పైసలు,నెల ఒక్కంటికి “165,రూ,లు“ పెరిగింది,ఈ పెరిగిన కరువు భత్యం VDA,ను తెలంగాణ రాష్ట్రములోని బీడీ యాజమాన్యం బీడీ కార్మికులకు తేదీ-1-4-2026 నుండి చెల్లించాల్సి ఉంటుంది, 2025,సంవత్సరంలో కరువు భత్యం 10-40, పై, పెరిగితే,ఈ 2026,సంవత్సరంలో 5-50,పెగిరింది,అంటే గత సంవత్సరంలో ఎక్కువ పెరిగింది, ఈ సంవత్సరంలో తక్కువ పెరిగింది, అంటే ప్రభుత్వం బీడీ యాజమాన్యం ఒత్తిడి లొంగి పోయింది, తక్కువ పెంచడం జరిగింది, ఎందుకంటే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వంలు రోజు రోజు నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెంచడం వాటి ని తట్టుకోవడం కోసం పెంచేదే ఈ కరువు భత్యం, ఈ పెంపుదల కార్మికుల పూర్తిగా అన్యాయం మే,అని మా తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ,భావిస్తుంది, ఈ పెరిగి న కరువు భత్యం బీడీ కార్మికులకు ఏ బీడీ యాజమాన్యం అయిన చేల్లించాని చో మా యూనియన్ కు కార్మికులు తెలియజేసే కార్మికుల పక్షంలో ఉండి పోరాడి ఇప్పిస్తామని తెలిపారు, ఈ సమావేశంలో తెలంగాణ బహూళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ,జిలగలా కార్యదర్శి,యస్,డి,సైయ్యద్ ,మేఖ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారికతోనే సమాజ అబివృది ఎస్పీ రోహిత్ రాజు








**- జిల్లా పోలీసు శాఖలో మహిళా అధికారులు,సిబ్బంది అందిస్తున్న సేవలు అభిందనీయం**

**- జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 8

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మణులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పురుషులతోపాటు సమానం గా విధులు నిర్వర్తిస్తూ మహిళా అధికారులు,సిబ్బంది సమర్ధవంతంగా తమ వంతు పాత్రను పోషిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలో కూడా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళామణులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సూచనలతో సబ్ డివిజన్ల వారీగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులు సిబ్బందిని అధికారులు ఘనంగా సన్మానించారు.భద్రాచలం సబ్ డివిజన్లో పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళ పోలీస్ అధికారులు సిబ్బందిని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో డిఎస్పి ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని మహిళా పోలీస్ అధికారులు,సిబ్బందిని ఘనంగా సత్కరించారు.పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లో విధులు నిర్వర్తించే మహిళా అధికారులను డిఎస్పీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

## బిబిపేటవాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




కామారెడ్డి, మార్చి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ కామారెడ్డి జిల్లా బిబిపేట ఆధ్వర్యంలో ఆదివారం బివిపేట సర్పంచ్ శ్రీమతి ఉప్పల సాధ్విక బీబీపేట గ్రామ గ్రంథాలయ నిర్వాహకురాలు శ్రీమతి వసంత ని పూలదండ శాలువాలతో సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మురికి శ్రీనివాస్, కోశాధికారి జోరుగాల శ్రీనివాస్, ఉప్పల సాయినాథ్,వైస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్, జోన్ చైర్మన్ నాగభూషణం, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బ యాదిగిరి వాసవి మహిళలు పబ్బులక్ష్మి, మురికి లావణ్య, ఉప్పల స్రవంతి, ఇల్లందుల లత తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




కామారెడ్డి, మార్చి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళా సంఘం ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ జిల్లా కన్వీనర్ అర్చన మాట్లాడుతూ రోజు రోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడం లో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని దానికి అనుగుణంగా కార్యక్రమాన్ని రూపొందించుకొని ముందుకు పోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆమె అన్నారు. మహిళలకు అనేకమైన చట్టలు వచ్చినప్పటికీ రోజుకో మహిళా మిస్సింగ్ అవడం సిగ్గుచేటానే పాలక ప్రభుత్వాలు మహిళల పట్ల చిత్తశుద్ధి లేకనే ఈ అఘాయిత్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చే గౌరవాన్ని మహిళల కోసం ప్రత్యేక పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ అర్చన నాయకులు కాశవ్వ అరుణ లక్ష్మి అనసూయ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 08, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్లో రైతులు 27వ రోజుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం కొనసాగుతున్నాయి. అసంపూర్తిగా ఆగిపోయిన ఎల్ఎం 6 కాలువను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.రైతులు కరికె నవీన్ కుమార్, కమటం శ్రీధర్, దోమల శ్రీనివాస్, ఈర దేవరాజ్, గాదే మహేష్,దొమ్మాటి మల్లయ్య, రౌతు నారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**- మహిళా వార్డు సభ్యులను సన్మానించిన, సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 08. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకను నిర్వహించారు. సందర్భంగా ఆదివారం రోజున మేజర్ గూడూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కేక్ ను కట్చేసి, మహిళా వార్డు మెంబర్లందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన, సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్. తదానంతరం ఆమె మహిళ వార్డు మెంబర్ లను అందరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, వార్డు సభ్యులు పత్తేం వెంకన్న, మౌనిక, శిరీష, జోతి, గ్రామ పంచాయతీ సిబ్బంది, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు షాజహాన్, పేరాల సురేందర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితకు కృషి

**– పాల్గొన్న అదనపు కలెక్టర్ బి ఎస్ లత,మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్.**



జగిత్యాల పట్టణం (తెలంగాన పత్రిక) మార్చి 8

మహిళా సాధికారితకు ప్రభుత్వం కృషి చేస్తోందని జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో సభ్యులు మున్సిపల్ ఛైర్పర్సన్ సమిండ్ల వాణి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ వాణి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. మహిళా సాధికారితకు విద్య ఎంతో కీలకమన్నారు.జిల్లా కలెక్టరెట్ లో అదనపు కలెక్టర్ బి ఎస్ లత ను అరుణ, సభ్యులు కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ డిగ్రీ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో నారాయణ,సతీష్ కుమార్, రాజు, భాగ్య, విజయ, లక్ష్మి, గీత, రజిత, సాకేతా, మల్లేశం, మమత, జల, సుజన, లావణ్య, ప్రియ, గంగభవాని, సతీష్, లహరి, మరియా, ఇంద్రజ, శ్రావణి, స్వప్న, పద్మ, శాంత, మంజుల, లత లాస్యప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారై బిఆర్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, టీఎస్ ఎఫ్ డి సి మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం పుట్టినరోజు

**– సందర్భంగా ఏ బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో కేజీబీవీ బాలికల పాఠశాల విద్యార్థులకు పెన్నులు పరీక్ష ప్యాడు లు పంపిణీ**



నర్సంపేట దుగ్గొండి మార్చి 8 తెలంగాణ పత్రిక

ఏ బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో కేజీబీవీ బాలికల పాఠశాల విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ దుగ్గొండి మండల కేంద్రంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు కేజీబీవీ పాఠశాలలో ఎన్ఆర్ఐ అనిల్ కుర్మాచలం పుట్టినరోజు సందర్భంగా ఏబిఎస్ ఎఫ్ గర్ల్స్ కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థినులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ స్కేలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ విద్యార్థినులు విద్యపై దృష్టి పెట్టి కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినులకు ప్రోత్సాహాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు రమ,విద్యార్థినిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఏవిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేజీబీవీ బాలికల పాఠశాల విద్యార్థుల కు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ దుగ్గొండి మండల కేంద్రంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు కేజీబీవీ పాఠశాలలో ఎన్ఆర్ఐ అనిల్ కుర్మాచలం పుట్టినరోజు సందర్భంగా ఏ బి ఎస్ ఎఫ్ గర్ల్స్ కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థినులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ స్కేలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ విద్యార్థి నులు విద్య పై దృష్టి పెట్టి కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినులకు ప్రోత్సాహాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు రమ, విద్యార్థినిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కూర్మాచలం కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన శానబోయిన రాజ్ కుమార్, బోట్ల నరేష్.

## శివాజీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 08:(తెలంగాణ పత్రిక)

వేసవిలో దాహం తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందయామని పాపన్నపేట సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నరేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో శివాజీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేయగా ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని



తీర్చేందుకు ముందుకు వచ్చిన శివాజీ ఆటో యూనియన్ సభ్యుల ను అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమే అని అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, వార్డు సభ్యులు, శివాజీ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కార్యదర్శులు హరీష్, భూషణం, చిన్న, సుధాకర్, గోపాల్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






తెలంగాణ పత్రిక/దమ్మపేట (మార్చి 08)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలను, గ్రామమును శుభ్రపరుస్తున్న పారిశుధ్య సిబ్బందిని ఆదివారం దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సత్తుపల్లి కి చెందిన ప్రమీల దమ్మపేట పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మల్లారం రైతు వేదికలో జరుగుతున్న వార్డు సభ్యుల శిక్షణ తరగతులలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను, శిక్షణ నిర్వాహకులను దారా రమేష్ అధ్వర్యంలో వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలతో పాటు, సమాజ సేవ లోను మహిళలు ముఖ్య భూమిక పోషిస్తున్నారని కొనియాడారు. మహిళల కృషి, త్యాగాలను స్మరించుకుంటూ, వారిలో స్ఫూర్తిని నింపే లా సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీను, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, ధర్మసోతు పద్మ, పసుమర్తి కుసుమాంబ, పూనెం పోలమ్మ, చిన్నశెట్టి నాగలక్ష్మి, బద్దె వెంకటలీల, దాసరోజు సరిత, గొర్రెపాటి బసవయ్య, పారిశుధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు. దమ్మపేట కోర్టు ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జడ్జి భవాని మాట్లాడుతూ సమాజ గమనంలో మహిళల పాత్ర కీలకమని, చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా తమ హక్కులను కాపాడుకోవచ్చని సూచించారు. అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధులు న్యాయమూర్తి భవానిను ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా కోర్టులో పనిచేస్తున్న మహిళా న్యాయవాదులను, మహిళ జర్నలిస్ట్ లను, ప్రభుత్వ మహిళ ఉద్యోగులు, సిబ్బందిని మరియు సామాజిక సేవకులను లయన్స్ క్లబ్ సభ్యులను శాలువ, పూలమాలలతో సత్కరించారు. మహిళల సేవలను గుర్తించి గౌరవించడం అభినందనీయమని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, అంకత ఉమామహేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, రాసూరి వేణుగోపాలరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, కాలం సంధ్యారాణి, పసుమర్తి రాంబద్రం, దారా రాము, అత్యం వెంకటేశ్వర్రావు, మహిళా జర్నలిస్టు నీలం రాజేశ్వరి, స్థానిక ప్రభుత్వ మహిళా ఉద్యోగులు వాసవి మహిళా సంఘ సభ్యులు కోర్టు సిబ్బంది మరియు మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముగ్గురు చిన్నారులను చిదిమేసిన తండ్రి అరెస్

కామారెడ్డి, మార్చి 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోఅభము శుభము తెలియని ముగ్గురు చిన్నారులను చితిమేసిన తండ్రిని ఆదివారం కామారెడ్డి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. ఏ ఎస్ పి చైతన్య రెడ్డి విలేకరుల సమావేశంలో ముగ్గురు చిన్నారుల హత్య కేసు నిందితుడి వివరాలను వెల్లడించారు. కామారెడ్డి ఆర్బి నగర్ కు చెందిన ముగ్గురు చిన్నారులు కనిపించడం లేదని పోలీసులకు శనివారం ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. ముగ్గురు చిన్నారులు 10 సంవత్సరాలలోపు వారే కావడంతో కామారెడ్డి పట్టణ కేసు నమోదు చేసుకొని ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు దర్యాప్తు మమ్మరం చేసినట్లు తెలిపారు. ముగ్గురు చిన్నారులను శనివారం ఉదయం తండ్రి టిఫిన్ చేపించుకొని వస్తానని చెప్పి ముగ్గురు పిల్లలను తీసుకెళ్లి ఇంటికి రాకపోవడంతో తల్లికి అనుమానం వచ్చి మధ్యాహ్నం భర్తకు ఫోన్ చేయడంతో పిల్లలు ఇంటికి వస్తామని చెప్పి వెళ్లారని తాను ఆటో నడిపేందుకు వెళ్లాను చెప్పడంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు తండ్రి చెప్పిన మాటలు అనుమానం రేకెత్తడంతో సిసి ఫూటేజీలను పరిశీలించిన పోలీసులకు అతడు చెబుతున్న మాటలకు పొంతన లేకపోవడంతో అనుమానం




వచ్చి అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా కామారెడ్డి పెద్ద చెరువులో ముగ్గురు పిల్లలను తోసి వేసినట్లు చెప్పడంతో అక్కడికి పోలీస్ సిబ్బంది వెళ్లి కామారెడ్డి పెద్ద చెరువులో గాలించగా ఇద్దరు పిల్లల శవాలు లభ్యం కాగా మరొక చిన్నారి శవం 11 గంటలకు లభించినట్లు చైతన్య రెడ్డి వెల్లడించారు.

# స్త్రీల శ్రమను గుర్తించడం-సామాజిక బాధ్యత

**– ప్రతి మహిళ స్వయం ఉపాధి దిశగా అడుగులు వెయ్యాలి**
**– సర్పంచ్ డాక్టర్. వేమూరి సత్యనారాయణ బంగారు నాగమణి**

మునగాల, మార్చి 08(తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని నరసింహాపురం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వార్డు మహిళా సభ్య లు పచ్చిపాల అశ్విని, రేవూరి కళ్యాణి, సామాజిక విశ్లేషకురాలు బంగారు నాగమణి, పారిశుద్ధ్య కార్మికురాలు కిన్నెర కౌసల్య, కుట్టు శిక్షణ నిర్వాహకులు రేణుక, వాణి లను ఘనంగా శాలువా కప్పి సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేక స్వయం ఉపాధి కల్పించుటకు కుట్టు మిషన్ ల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. మహిళా సాధికారత సాధించాలంటే ప్రతి మహిళా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ముఖ్యంగా మహిళా ఆరోగ్య భద్రత వారి సంక్షేమం కోసం ఇప్పటికే వివిధ రకాల ఉచిత మెగా వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని. ఈ ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమానికి 60



మంది మహిళ సభ్యులు పేర్లు నమోదు చేసుకోవడం జరిగింది.ఈ శిక్షణ తరగతులు మూడు నెలల పాటు కొనసాగుతుందని ప్రతి ఒక్కరు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కుట్టు శిక్షణ కార్యక్రమం సూర్యాపేట లయన్స్ క్లబ్ వారి సహకారంతో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు నాగమణి, వేముల వెంకటేశ్వర్లు, కెమిస్ట్రీ లెక్చరర్ తోట కిరణ్, కేసగాని వెంకన్న, వినోద్, శ్రీను, మనోజ్, నారయ్య, వీరాస్వామి మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన ఏఎన్ఎం సుజాతకు ఉత్తమ అవార్డు అందజేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు

**– నర్సంపేట జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ భూఖ్య కిషన్**

నర్సంపేట మార్చి 8 తెలంగాణ పత్రిక

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సంపేట మెడికల్ కాలేజ్లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఏఎన్ఎం జి సుజాత ఎం పి హెచ్ ఎ. బానోజీ పేట ఆరోగ్య కేంద్రంల మాదన్నపేట ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తుంది ,వరంగల్ జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు , నర్సంపేట జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ భూక్య కిషన్, డిప్యూటీ డిఎంహెచ్వో , నర్సంపేట మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి ఉత్తమ ఉద్యోగి సర్టిఫికెట్ను బహుకరించరు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ వైద్య సేవలో ఓపిక సహనంతో అందరిని ఆదరించి ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు సురక్షితమైన ప్రసవాలను ప్రోత్సహిస్తూ ఈ గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన కొనియాడారు , ప్రజల మధ్యనే ఉంటూ వృద్ధులకు ఎన్నో జబ్బులు నయం చేసి ఆస్పత్రికి మంచి పేరు తీసుకొచ్చిన సుజాతలగా ఎందరో ఎదగాలని ఆకాంక్షిస్తూ ఇంత మంచి సేవ భావం ఉన్న మహిళగా ఈరోజు ఉత్తమ అవార్డు అందుకోవడం సంతోషకరమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏ ఎన్ ఎం సుజాత మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నాకు ఉత్తమ అవార్డు జిల్లా వైద్యాధికారి సాంబశివరావు నర్సంపేట జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ కిషన్ చేతుల మీదుగా మహిళా దినోత్సవం రోజు అందుకోవడం



ఆనందంగా భావిస్తున్నానని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇది నా ఒకరి విజయం కాదని నాపై వైద్యాధికారి కృషితోనే సాధ్యమైందని, రోగులకు మరింత నాణ్యమైన సేవలు అందించడానికి ఈ పురస్కారం బాధ్యతలను పెంచిందని ప్రజల ఆరోగ్యం పట్ల అంకితభావంతో పనిచేస్తానని నన్ను గుర్తించి ఈ అవార్డు అందజేసిన వైద్యాధికారులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎస్ సి వైద్యాధికారి, ఎంపీ హెచ్ఈఓ యాక స్వామి సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎట్టాకేలకు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న అటవీ శాఖ అధికారులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 08. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం అటవీ ప్రాంతంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను, గూడూరు అటవీ శాఖ అధికారులు ఎట్టకేలకు! పట్టుకున్నారు. ప్రతి రోజు అటవీ ప్రాంతంలో అటవీ సంపద కొల్లగొడుతూ డబ్బుల సంపాదనే ధ్యేయం గా పెట్టుకొని, కొంతమంది ఇసుక స్మగ్లర్లుగా తయారు అయ్యారు. అటవీ ప్రాంతంలో ఉండే ప్రభుత్వ సొమ్మును, ఒక ట్రాక్టర్ ఇసుకకు 6000 నుండి 8000 వరకు ఈ స్మగ్లర్లు కాంట్రాక్టర్లకు విక్రయిస్తున్నారు.




**ఎట్టకేలకు పట్టుకున్నా అధికారులు?**

అటవీ ప్రాంతంలో ఇసుక రవాణాకు కొంతమంది అధికారులు ఇస్మగ్లర్లకు అండదండలు అందించడంతో ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవడానికి, జిల్లా అధికారులు అనేక ఇబ్బందులకు గురయ్యేవారు. ఇసుక ట్రాక్టర్ రవాణా గురించి మండల స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వడంతో, వారు చూసి చూడనట్లు ఉండి వదిలేసేవారు. జిల్లా స్థాయి అధికారులకు పక్కా సమాచారం ఇవ్వడం ద్వారా, జిల్లా స్థాయి అధికారులు గూడూరు అటవీ ప్రాంతానికి చేరుకోక మునుపే, వారు వచ్చే సమాచారం ఇక్కడి అధికారులు స్మగ్లర్లకు చేరవేసేవారు. వారికి అనుకూల పరిస్థితులు ఉండడంతో ఇసుక స్మగ్లర్లు చాకచక్యంగా తప్పించుకునేవారు.

**5000/- రూపాయల సీ ఫీజ్ తో వదిలిపెట్టినా?**

అటవీ ప్రాంతంలో ప్రతిరోజు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ, ఒక్కో ట్రాక్టర్ 6000 నుండి 8 వేల వరకు రోజూ మూడు ట్రాక్టర్ల ద్వారా 25 వేల రూపాయలు సంపాదిస్తున్న ఇసుక స్మగ్లర్లకు అటవీ శాఖ వారు విధించే, సీ ఫీజ్ అదృష్టంగా, వారి పాలిట వరంగా మారింది. కొంతమంది పార్టీ నాయకుల అండదండలు, మరికొంతమంది విలేకరుల సహాయం, ఈ స్మగ్లర్లకు కొండంత అండగా, వారి పాలిట వరంగా మారింది. అటవీశాఖ అధికారులకు ప్రలోభపెడుతూ, సీ ఫీజ్ పేరుతో మూడు నుండి ఐదు వేల రూపాయల నగదును వెచ్చించి, పట్టుకున్న ట్రాక్టర్లు మళ్ళీ బయటికి తీసుకు వస్తున్నారు. ఇదే అలుసుగా తీసుకొని మండలంలో అక్రమ ఇసుక రవాణా చేయుటకు మొగ్గుచూపుతూ... స్మగ్లర్లు ఎక్కువగా తయారయ్యారు. సీ ఫీజ్ పేరుతో పట్టుకున్న ఇసుక ట్రాక్టర్ లను వదిలి పెడతారా? లేదా సీజ్ చేస్తారా...? ఈ విధంగా చేయడంతో అటవీ ప్రాంతం ఎడారిగా మారి, భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం తప్పదని తెలిసినా? ఇసుక స్మగ్లర్ల దందాదారులకు అటవీశాఖ అధికారులు అండదండలు అందించడం దురదృష్టకరమని, ఇలాంటి అధికారులపై ఆటవీ శాఖ ఉన్నతాధికారులు కఠినమైన చర్యలు తీసుకోకపోవడానికి గల కారణం ఏమిటి? ఇదంతా వీరికి కూడా తెలిసే ఈ ఇసుక స్మగ్లింగ్ దందా,! కొనసాగుతున్నదా? అలా కాకుంటే వారిపై కఠినమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?. పలు అనుమానాలకు తావిస్తున్నది?. ఇప్పటినుండైనా ఈ ఇసుక స్మగ్లింగ్ దందాలు అరికడతారా? లేదా? నామమాత్రంగానే ఈ ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నారా? ఇప్పటికైనా అటవీశాఖ జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఇలాంటి ఇసుక స్మగ్లర్ల దందా కొనసాగకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, ఇసుక స్మగ్లర్ల దందాను అరికట్టాలని, గూడూరు మండల ప్రజలు అటవీ శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# సౌకర్యాలు లేక.. వెళ్లలేక!" డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారుల దీనస్థితి పై తక్షణ చర్యలు చేపట్టాలి

**- డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల డిమాండ్**

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 8 (తెలంగాణ పత్రిక):

రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వినియోగంపై తీసుకున్న కఠిన నిర్ణయం పట్ల లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలో నివసించకపోతే కేటాయింపులు రద్దు చేస్తామన్న ప్రభుత్వ హెచ్చరికలు ఒకవైపు, కనీస సౌకర్యాలు లేక ఆ ఇళ్లలోకి వెళ్లలేని దారుణమైన పరిస్థితి మరోవైపు వెన్నాడుతోందని జగిత్యాల అర్బన్ కాలనీ లబ్ధిదారులు వాపోతున్నారు.



**ప్రభుత్వ ఆదేశాలు - అధికారుల తనిఖీలు:**

డబుల్ బెడ్రూమ్ ఇళ్లు పొందిన వారు వాటిని అద్దెకు ఇచ్చినా లేదా ఇతరులు నివసిస్తున్నా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. అక్రమ నివాసితులను గుర్తించి వెంటనే నోటీసులు జారీ చేయాలని, నోటీసులకు స్పందించని పక్షంలో కేటాయింపులు రద్దు చేసి ఇతర అర్హులైన పేదలకు ఆ ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ ప్రకటనతో ప్రజల ఆందోళన మొదలైంది.

**క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఆవేదన:**

ప్రభుత్వ నిబంధనలను గౌరవిస్తూ తాము అక్కడే ఉండాలని అనుకుంటున్నామని, కానీ అక్కడ మనుషులు ఉండటానికి కనీస వసతులు లేవని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ మహిళా లబ్ధిదారు తన గోడును వెళ్లబోస్తూ ఇలా వివరించారు:"మేము అప్పులు చేసి సుమారు నాలుగు లక్షలు ఖర్చు పెట్టి ఇల్లు సర్దుబాటు చేసుకున్నాం. తీరా గృహప్రవేశం చేద్దామంటే ఒక్క బకెట్ నీళ్లు కూడా రావడం లేదు. 30 డబ్బాల నీళ్లు కొనుక్కొని కార్యక్రమం చేసుకోవాల్సి వచ్చింది. ఒక్క లైట్ లేదు, రాత్రి పూట జంగిల్‌లోకి వెళ్తున్నట్టు భయమేస్తోంది. కిరాయి కట్టలేక ఇక్కడికి వద్దామంటే నీళ్లు, కరెంటు సరిగ్గా లేక ఎలా ఉండాలి?" ఆవేదన చెందిన మహిళ.

**కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలు:**

తీవ్రమైన నీటి ఎద్దడి: కాలనీలో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో నిత్య అవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శాశ్వత పరిష్కారం చూపించే వరకు ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకులను సమయానికి అందించాలని ప్రజలు కోరుతున్నారు.

**అంధకారంలో కాలనీ:**

ఇళ్లలో కరెంటు ఉన్నా, వీధి లైట్లు అక్కడక్కడా మాత్రమే ఉన్నాయి. కాలనీ నుంచి గుట్ట వరకు పూర్తిస్థాయిలో వీధిలైట్లు లేకపోవడంతో అంతా చీకటిమయంగా ఉంది. దీంతో వృద్ధులు, పిల్లలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు.

**పిచ్చి మొక్కలు - అనారోగ్య భయం:**

కాలనీ చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా, ప్రమాదకరంగా మారింది. దీనివల్ల దోమలు, క్రిమి కీటకాలు పెరిగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.

**లబ్ధిదారుల డిమాండ్:**

ప్రభుత్వం కేటాయింపుల రద్దు గురించి హెచ్చరించడం సబబే కానీ, లబ్ధిదారులు అక్కడే స్థిరపడేలా మౌలిక సదుపాయాలను ముందుగా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. యుద్ధ ప్రాతిపదికన నీటి సౌకర్యం, విద్యుత్ కనెక్షన్లు పూర్తిగా ఏర్పాటు చేయాలి.

**కాలనీ పరిసరాలను శుభ్రం చేయించి, వీధి లైట్లు అమర్చాలి.**

అప్పుడే పేద ప్రజలు తమ సొంత ఇళ్లలో ప్రశాంతంగా నివసించగలరని లబ్ధిదారులు కోరుతున్నారు. వెంటనే నిధులు విడుదల చేసి ఈ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అమ్మ వనంలో భక్త గణం వనదుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం





**- తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**- మంజీరాలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు**

**- వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం**

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 08: (తెలంగాణ పత్రిక)

దేశంలోనే రెండో వన దుర్గ మాత ఆలయంగా జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గామాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కేసి పోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యా స్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వన దుర్గమ్మ.. దీవించమ్మ... అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

# జానంపేట గ్రామపంచాయతీలో మహిళ దినోత్సవ వేడుకలు.




తెలంగాణ పత్రిక ,పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 8.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం ,జానంపేట గ్రామ పంచాయతీ లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి సర్పంచ్ పూనెం ఉమామహేశ్వరి, సెక్రటరీ ఖాజాహుసేన్ మట్లాడుతూ మహిళ మణులు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని, మీ హక్కులకు ఎవరైన భంగం కలిగించిన మీరు వెనుకడుగు వేయకుండా పోరాడి సాధించుకోవాలని తెలిపారు. మహిళల హక్కులు, సమానత్వం, గౌరవం కోసం ప్రపంచవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటారని, సమాజంలో వివిధ రంగాలలో మహిళలు అందించిన సేవలను గుర్తు చేసుకోవడానికి చక్కటి మార్గంగా గుర్తు చేసుకోవడానికి ఈరోజు ముఖ్యమైనదని తెలిపారు. మహిళల గొప్పతనాన్ని గుర్తించి వారికి గౌరవం ఇవ్వడానికి జరుపుకునే రోజు మహిళా దినోత్సవం అని తెలిపారు. మహిళ దినోత్సవం సందర్భంగా కేకు కట్ చేసి మహిళ అందరికి శుభాకాంక్షలు తెలిపినారు. గ్రామస్థాయి మహిళ ఉద్యోగులందరిని సాలువాలతో సన్మానించడం జరిగింది. అందరికి స్వీట్స్ పంపడం జరిగింది.ఆదేవిధంగా 99 రోజులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామం డంపింగ్ యాడ్ ను శుభ్రం చేయడం జరిగింది.గ్రామంలో ఎక్కడ సమస్యలు లేకుండా చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, పంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# సహా చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళా న్యాయవాదులకు సన్మానం




కామారెడ్డి ,మార్చి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మహిళా దినోత్సవ సం దర్భంగా కామారెడ్డి కోర్టులో పనిచేస్తున్నటువంటి మహిళా ఏజిపి షబానా బేగం, ఇతర మహిళ న్యాయవాదులను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఏం ఏ సలీం సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మహిళా న్యాయవాది ఎన్ లతా రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు శాలువా, మెమెంటోలతో సన్మానించడం చాలా గర్వంగా ఉందని తెలియజేస్తూ సహచట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, బిబిపేట్ మండల ఆర్టిఐ అధ్యక్షుడు ఎం నాంపల్లి గారు మండలంలో చేస్తున్న సహ చట్టం 2005 అవగాహన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఆయనకు కామారెడ్డి జిల్లా సలహాదారులుగా నియమిస్తున్నట్టు రాష్ట్ర డైరెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం నాంపల్లి మాట్లాడుతూ తమపై విశ్వాసంతో ఇచ్చిన పదవికి పూర్తిగా న్యాయం చేస్తారని తెలియజేస్తూ కామారెడ్డి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని ప్రతి మండలంలో సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను జాగృతం చేస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి కోర్ట్ ఏజిపి షబానా బేగం మహిళ న్యాయవాదులు ఎన్ లతా రెడ్డి, అనిత, బి లత, సహా చట్ట ప్రతినిధులు ఎం నాంపల్లి,ఆర్ స్వామి గౌడ్, బట్టు శ్రీనివాస్, ఎం సుధాకర్, అన్వర్ గౌరీ, డాక్టర్ ఎం వి భాస్కర్,లింబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో మహిళల సేవలు ప్రశంసనీయం

- కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు
- మహిళా పోలీసులతో కలిసి కేక్ కట్ చేసిన అదనపు ఎస్పీ మహేందర్




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 08 మార్చి



మెదక్ జిల్లా కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు హాజరై కేక్ కట్ చేసి మహిళా పోలీస్ సిబ్బందితో కలిసి మహిళా దినోత్సవ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు భద్రత కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కఠిన పరిస్థితుల్లో కూడా మహిళా పోలీసులు ధైర్యంగా విధులు నిర్వర్తిస్తూ శాఖకు మంచి పేరు తీసుకొస్తున్నారని ప్రశంసించారు. అలాగే మహిళా సిబ్బంది విధుల్లో ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, కౌడిపల్లి ఎస్సై అమర్, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు అన్నింట అన్ని రంగాలలో పోటీపడాలి.



కోదాడ, మార్చి 08(తెలంగాణ పత్రిక):

టీఎన్జీవో యూనిట్ సంఘ ప్రాథమిక సభ్యులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అటు ఇంట్లో గృహిణీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ,ఇటు ఉద్యోగం లో రాణిస్తూ సమాజంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నటువంటి మహిళా ఉద్యోగులకు టీఎన్జీవో కోదాడ యూనిట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సమాజంలో మహిళలు ఎదుగుతున్న తీరు, అధిగమిస్తున్న సవాళ్లను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఉత్సాహంగా నిర్వహించు కున్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన టీఎన్జీవో కోదాడ యూనిట్ సంఘ ప్రాథమిక సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్ లో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులు బత్తిని మమత, రమాదేవి, రాధిక, మాతంగి స్రవంతి, నసీమ, మంజుల, కందుల ఝాన్సీ, దున్న లావణ్య, మాధవి, అరుణ, పిడమర్తి సునీత, పులిపాటి లావణ్య, లక్ష్మీ, శ్రీధర్, వేంకటనగేష్, మట్టపల్లి మహేశ్, గంటెపొంగు విక్రమ్ సాయిరాంరెడ్డి, పులి శ్రీనివాస్, రుద్రాక్షి భాస్కర్, రాజేష్, జగదీష్, పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## చాకరిమెట్ల హనుమాన్ టెంపుల్ ను దర్శించిన అదనపు ఎస్పీ మహేందర్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 08 మార్చి

మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు ఆదివారం చాకరిమెట్ల హనుమాన్ టెంపుల్ను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు పూజారులు, ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా పూజారులు అదనపు ఎస్పీకి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో శివంపేట్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్కు నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం సర్పంచ్ కొలుగూరి సుజాత







నర్సంపేట /దుగ్గొండి/ మార్చి 8 తెలంగాణ పత్రిక

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్లాస్టిక్ ని తరిమేద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో రోజుకు ఒక్క వాడగా ఎంచుకొని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడము మన అందరి బాధ్యత అని గ్రామ సర్పంచ్ కొలుగూరి సుజాత తెలిపారు ఈ సందర్భంగా ప్లాస్టిక్ని ఉద్దేశించి సుజాత మాట్లాడుతూ ప్లాస్టిక్ లో రక రకాలు ఉన్నాయి. మన జీవితాలుప్లాస్టిక్ తొ ఎంతలా ముడి పడి ఉన్నాయో చూడండి. ఇవన్నీ మనం ఇంచు మించు రోజూ వాడే ప్లాస్టిక్ పళ్ళు తోముకునే బ్రష్, నాలిక వద్ద (ఇది కావాలంటే రాగిది వాడ వచ్చు). పాల పేకట్లు. స్నానం బకెట్, మగ్, సబ్బు డబ్బాలు. కూర గాయల సంచులు (ఇవి చాలా తగ్గించ వచ్చు). షాంపూ పాకెట్లు . టి.వి. , పిల్లల బొమ్మలు, వగైరా. నీళ్ళ సీసాలు, వంటింట్లో డబ్బాలు . గిన్నెలు తోముకునే బ్రష్లు ఇంకా ఎన్నో సర్జికల్ పరికరాలు, ఆక్సిజన్ గొట్టాలు, సిరెంజ్ లు, మందు సీసాలు (మద్యం కాదు సుమండీ, సెలైన్ సీసాలు, ఇంప్లాంట్ లు, కార్లు/స్కూటర్ లలో పరికరాలు, స్విచ్ బోర్డు లు ఇలా ఎన్నో..ఇవన్నీ సముద్రం లోకి చేరి(మైక్రో ప్లాస్టిక్స్), ముక్కలై జలచరాలు ద్వారా మానవుల శరీరాల లోకి ప్రవేశించ కుండా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు. ఇంత నష్టం కలుగుతుంటే కళ్ళముందే చూస్తూ పోతున్నామని దీన్ని మనం అంతం చేయకపోతే ప్లాస్టిక్ వాడి చిన్న చిన్న పిల్లలు రోగాల బారిన పడి మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు... ఉప సర్పంచ్ పున్నం వంశీ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులని సరిగా పారవేయకపోతే, డ్రైనేజి సిస్టమ్ లోకి వెళ్ళి వాటిని మూసి వేయడం వలన అశుభ్రమైన వాతావారణాన్ని కలుగచేసి, నీటి ద్వారా వ్యాధులను కలుగజేస్తాయని ప్రేరేపించారు. పునర్వినియోగం /రంగుల ప్లాస్టిక్ సంచులు, భూమిలోనికి శ్రవించి మట్టిని, ఉప మట్టి నీటిని కలుషితం చేసే కొన్ని రసాయనాలని కలిగి ఉండవచ్చు. పునర్వినియోగం చేయడానికి ఉపయోగించే యూనిట్లు పర్యావరణపరంగా పటిష్టమైనవి కాకపోతే, పునర్వినియోగం సమయంలో ఉత్పత్తి అయ్యే విషపూరిత ఆవిరి వలన పర్యావరణ సమస్యలు కలుగుతాయని తెలిపారు. మిగిలిపోయిన ఆహారం కలిగిఉన్న లేదా ఇతర వ్యర్ధ పదార్థాలతో కలిసిపోయి ఉన్న కొన్ని ప్లాస్టిక్ సంచులను జంతువులు తినడం వలన హానికరమైన ప్రభావాలు కలుగుతున్నాయని మనకు మనమే ప్లాస్టిక్ ని వాడి పాడిపశువులను జంతువులను చంపేస్తున్నామని అన్నారు. అదే కాకుండా మనుషులకి ప్లాస్టిక్ వాడడం వల్ల క్యాన్సర్ వివిధ రోగాలకు కారణం అవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేముల అశోక్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం వాసి వాసం శ్రీనివాస్‌కు ప్రొఫెసర్‌గా పదోన్నతి

పరకాల మార్చి 8 తెలంగాణ పత్రిక

సంగెం మండలం కొత్తగూడెం గ్రామంలో వాసం వీరస్వామి, సోమలక్ష్మిల పుత్రుడు సరస్వతి ముద్దు బిడ్డ డాక్టర్ వాసం శ్రీనివాస్ కు విద్యారంగంలో అత్యున్నత మైన ఆచార్య పురస్కారం ప్రకటించడం కొత్తగూడెం తో పాటు సంగెం మండల వాసులంతా గర్వించదగిన అభినందించదగిన విషయం. కొత్తగూడెంలోని సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి సర్కార్ పాఠశాల, కళాశాలల్లో చదివి ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ , కాకతీయ యూనివర్సిటీ లో పీహెచ్ డి పూర్తి చేసి జూనియర్ లెక్చరర్ గా ప్రస్థానాన్ని ఆరంభించిన వాసం శ్రీనివాస్..ఇంతితై వటుడింతై అన్నట్లు... అచిరకాలంలోనే ఆచార్యుడిగా పదోన్నతి సాధించడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీపీఎస్సీ పోటీ పరీక్ష రాసి రసాయన శాస్త్రం లో జూనియర్ లెక్చరర్ గా2001 తన కెరీర్ ప్రారంభించి 2010 లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా పదోన్నతి పొందారు. ఉన్నత విద్యారంగంలో బోధన , పరిశోధన కొనసాగిస్తూ 2022 లో అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి పొంది సేవలందించారు. ఉన్నత విద్యారంగంలో 15 ఏళ్లుగా అధ్యాపకులుగా సేవందిస్తున్న వాసం శ్రీనివాస్ కు 2024 లో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు. అంతే కాదు 2017 లో కెమిస్ట్రీలోయువతరంగం రాష్ట్ర పురస్కారం వరించింది. రసాయన శాస్త్రంలో సిద్ధాంతాలు అర్థం కాని.వారికి, అందుకోలేని వారికోసం అందరికీ అర్థమయ్యేలా సులభమైన భాష లో తెలుగు అకాడమీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ఇంటర్మీడియట్ తోపాటు ఇతర పబ్లికేషన్లతో 12 పుస్తకాలు రాశారు. టీ శాట్ , మన టీవీ శాటిలైట్ ఛానళ్లలో విషయంశాలను బోధించారు. బోధన, పరిశోధనను



మరింత పరిపుష్టి చేసేందుకు పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్లో 25 వ్యాసాలు ప్రచురించారు. వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పని చేసిన డాక్టర్ వాసం శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపాల్ గా, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ గా, ప్లేస్ మెంట్ అధికారిగా నిర్వహించారు ప్రస్తుతం కే డి సి లో కెమిస్ట్రీ విభాగధిపతిగా మరియు పీజీ కోఆర్డినేటర్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. ఇంతటి సుదీర్ఘ అను భవం, సమర్థత, అర్హతలు కలిగిన డాక్టర్ వాసం శ్రీనివాస్ ప్రతిభకు పట్టం కడుతూ ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పిస్తూ ఉన్నత విద్య కళాశాల కమిషనర్ శ్రీదేవసేన ఉత్తర్వులు జారీచేయడం ఏంతో విశేషం.ఈ సందర్భంగా హనుమ కొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకుడిగా పనిచేస్తున్న వాసం శ్రీనివాస్ ను కే డీ సీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుర్రం .శ్రీనివాస్ అధ్యాపక బృందం అభినందించారు, అదేవిధంగా కొత్తగూడెం నుండి ప్రస్థానం ప్రారంభించిన డాక్టర్ వాసం శ్రీనివాస్ భవిష్యత్తు లో మరిన్ని పదోన్నతులు పొందాలని గూడెం వాసులకే కాకుండా మరెందరికో మా వాసం అందరికీ ఆవాసం కావాలని ఆకాంక్షిస్తున్నారు సంగెం మండలం కొత్తగూడెం వాసులు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





ఇల్లంతకుంట, మార్చి 8 తెలంగాణ పత్రిక

మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతి రంగంలో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటాలని గ్రామ సర్పంచ్ ఎం. రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి గ్రామాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు.మహిళల సంక్షేమం కోసం గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. మహిళలు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాలలో ముందుకు రావాలని ఆకాంక్షించారు. సర్పంచ్ ఎం రాజు మహిళా సంఘాలకు కుర్చీలు, టేబుళ్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీఓ శశికళను శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామంలోని మహిళలను కూడా శాలువాలతో సత్కరించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సిరిసిల్ల అశోక్, వార్డు సభ్యులు రేగుల కార్తీక్, మామిడి సుశీల, మామిడి శ్రీను, చేరాల వంశీ, రాకం సుమన్, కొట్టె ప్రమీల, అంతటి శ్రీకాంత్, కూనబోయిన ఎల్లవ్వ, వీఓలు జెట్టి వినోద, గౌడుగు భాగ్యలక్ష్మి, కాసుపాక రాణి, కునబోయిన లావణ్య, అంగన్‌వాడీ టీచర్ విజయ, ఆశా కార్యకర్తలు గొర్రె లక్ష్మీ, దాసరి అనంతలక్ష్మీ, సింది లక్ష్మీ, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి ఏది సాటి రాదు

**– ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

మిర్యాలగూడ ప్రతినిధి //మార్చి 8:(తెలంగాణ పత్రిక):–

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ మహిళా సమైక్య నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.శాంతి మహిళా సమైక్య టౌన్ కార్యదర్శి ఎస్కె షమీం వారు మాట్లాడుతూ నేటికీ భారతదేశంలో ఏదో ఒక మూలన మహిళలపై హత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని వీటిని అరి కట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందినయని వారన్నారు. మహాత్మా గాంధీ కన్న కలలు అర్ధరాత్రి ఒంటరిగా మహిళ ఎప్పుడు నడుస్తున్నదో అప్పుడు మహిళలకు రక్షణ కలుగుతుందని వారు అన్నారని గుర్తుకు చేసినారు. మహాత్మా గాంధీ కన్న కలలు నేటికీ అమలు కాలేదని వారు అన్నారు. మహిళలపై అమానుషంగా ప్రవర్తించిన వారిపై భేషరతుగా వారిని కఠినంగా శిక్షించాలని వారి మీద నాన్ బేల్ బుల్ కేసులు పెట్టి శిక్షించాలని వారన్నారు. హ్యాపీఉమెన్స్ డే కేకును కేకును మహిళా సమైక్య నాయకురాలు కట్ చేసి



అందరూ ఆనందంతో కేక్ ను ఒకరికి ఒకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఆ తర్వాత సమైక్య జెండాని మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ ఆవిష్కరించారు. అనంతరం మహిళలకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు ఎర్ర ప్రమీల, రత్నకుమారి, లింగంపల్లి లక్ష్మమ్మ, డి జ్యోతి, ఉమ్మెత్త లక్ష్మమ్మ, సైదమ్మ, నర్సమ్మ, నర్మదా, వేమనపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, సాలె జగన్, తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లోబంజారాలతో కలిసి సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





తెలంగాణ పత్రిక.ప్రేస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం. మార్చి 8..

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బోధన్ శివారులో సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మశారత్ రెడ్డి బంజారాలతో కలిసిమెలిసి వారు ఉత్సాహంగా ఆడి పాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని బంజారాలకు పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రాజిరెడ్డి వేణు రాష్ట్ర ప్రభుత్వ సలహా దారుడు మాట్లాడుతూ బంజారాస్ వల్ల పిల్లలను బాగా చదివించి పెద్ద పెద్ద ఆఫీసర్లను చేయాలని కలెక్టర్ ఎమ్మార్వో పోలీస్ శాఖలో కూడా ఉద్యోగాలు సాధించాలని అలాగే భవిష్యత్తులో మీరు చదువుకొని బావి తరాలకు ఉపయోగపడాలని బాగా చదువుకునే విద్యార్థులకు తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలతో ఆడి పాడి కల్చరల్ ప్రోగ్రామ్ను తిలకించారు బోధన్ నియోజకవర్గంలోని చదువుతున్న విద్యార్థులకు తన సొంత ఖర్చులతో బట్టలను ఉచితంగా ఇస్తానని అలాగే ప్రైవేట్ హాస్పిటల్స్ కు వెళ్లకుండా ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి వెళ్లాలని సౌకర్యాలు బాగా ఉన్నాయని అలాగే ఈ 278.వ. సేవాలాల్ జయంతిని ప్రతి సంవత్సరం చాలా ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోధన్ ఎమ్మార్వో విట్టల్ మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి ఒకటో వాడు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు ఎలికేట్ గంగా శంకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శీల శంకర్ ఏఎంసీ చైర్మన్ వసంత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ సందర్భంగా కౌన్సిలర్ కవితకి ఘన సన్మానం

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 8:(తెలంగాణ పత్రిక):–

మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కళాశాల సిబ్బంది ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 17వ వార్డు హౌసింగ్ బోర్డు కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది ఆమెను శాలువాతో కప్పి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. కవిత గతంలో ఇదే కళాశాలలో సేవలందించిన విషయాన్ని ఈ సందర్భంగా సిబ్బంది గుర్తు చేసుకున్నారు. అదే విధంగా ప్రస్తుతం కౌన్సిలర్‌గా ప్రజలకు సేవ చేస్తుండడం అభినందనీయమని వారు కొనియాడారు. అనంతరం నూకల కవిత మాట్లాడుతూ తాను గతంలో సేవలందించిన కళాశాలలోనే పాత సహచరుల మధ్య ఈ గౌరవం అందుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో




రాణించాలని విద్యతోనే సాధికారత సాధ్యమవుతుందని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వివిధ విభాగాల అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**– మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట**

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 8:(తెలంగాణ పత్రిక):–

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పట్టణంలోని మినీ రవీంద్ర భారతి నందు నిర్వహించిన మహిళా దినోత్సవం వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులను, మున్సిపాలిటీలో సేవలు అందిస్తున్న మహిళా మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, మరియు మహిళా కౌన్సిలర్స్‌ని సన్మానించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు మహిళ అంటే కేవలం ఇంటికే పరిమితం అనుకునేవారు. కానీ ఈరోజు ఆకాశంలో సగం కాదు, అన్ని రంగాల్లోనూ తనే అగ్రభాగం అని నిరూపిస్తోంది. ఒక ఇంటిని చక్కదిద్దే ఇల్లాలుగా దేశాన్ని నడిపే నాయకురాలిగా స్త్రీ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తోంది. మన ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రాజకీయాల్లో కూడా మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నాం. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి స్వయం సహాయక సంఘాలు ఎస్ హెచ్ జి ఎస్ మరియు వివిధ పథకాల ద్వారా చేయూతనిస్తున్నాం. మహిళా సాధికారత అంటే కేవలం చదువు, ఉద్యోగం మాత్రమే కాదు. తమ నిర్ణయాలను తామే తీసుకోగలగడం మరియు సమాజంలో గౌరవంగా బతకడం. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి మన ప్రభుత్వం కఠినమైన చట్టాలను అమలు చేస్తోంది. ప్రతి సోదరి భయం లేకుండా తిరిగే వాతావరణాన్ని కల్పించడమే మా ప్రాధాన్యత. ఈ వేదిక ద్వారా నేను కోరుకునేది ఒక్కటే చదువుకున్న ప్రతి



అమ్మాయి తన కాళ్ల మీద తాను నిలబడాలని అన్నారు. తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించి, వారికి ధైర్యాన్ని నూరిపోయాలి. మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః“ అంటే ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అర్థం. మన సంస్కృతిలో మహిళకు అంతటి ఉన్నత స్థానం ఉంది ఆ గౌరవాన్ని నిలబెట్టు కుంటూ, ప్రతి మహిళా తన కలలను సాకారం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్స్, మహిళా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు





మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 8:(తెలంగాణ పత్రిక):–

ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా మాడుగులపల్లి మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య సంఘమిత్ర మరియు సంఘబంధం అధ్యక్షురాల్లకు ఏటీఎం మధుసూదన్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మండలంలోని మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిదంగా సంఘమిత్ర అధ్యక్షురాలు సావిత్రమ్మ, కార్యదర్శి లక్ష్మీరెడ్డి, కోశాధికారి యాదమ్మ సీసీ రమణ, అకౌంటెంట్ నాగమణి, సీఆర్పీ లు అప్సర, బేబీ కుమారి లకు సన్మానం చేయుట జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సంఘటిత శక్తితో పోరాడి మహిళ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళ సాధికారిక సాధనలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ నూతన గృహప్రవేశం





భిక్కనూరు మార్చి 08 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రానికి చెందిన మ్యాదరి రమేష్ ఇందిరమ్మ పథకం ద్వారా నిర్మాణం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆదివారం నూతన గృహ ప్రవేశంకు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ పాల్గొని ప్రారంభించారు, అనంతరం లబ్ధిదారునికి నూతన వస్త్రాలు బహుకరించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి హాజరై లబ్ధిదారుడికి శుభాకాంక్షలు తెలిపారు,ఇంద్రకరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదింటికల ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం పేద మధ్యతరగతి వారికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు, అంతే కాకుండా ప్రతి ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని ఈసందర్భంగా గుర్తుచేశారు,ఈ క్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి,వార్డు సభ్యులు హౌజి కరణ్,గజ్జె వేణు, గ్రామపంచాయతీ కార్య నిర్వహణ అధికారి మహేష్ కుమార్ గౌడ్,ఆలయ పున; నిర్మాణ కమిటీ వైస్ చైర్మన్ అందే దయాకర్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మద్దూరి రవి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## కేంద్ర మంత్రి పర్యటనకు భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 08 మార్చి

కేంద్ర మంత్రి బండి సంజయ్ తునికిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన వాల్యూ అడిషన్ & ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ కార్యక్రమ స్థలాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేస్తూ కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. సందర్శకులు ఎక్కువగా హాజరయ్యే అవకాశముండటంతో ట్రాఫిక్ నియంత్రణ పై కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను అదనపు ఎస్పీ మహేందర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు జడ్జి సురేందర్



పాపన్నపేట, ప్రతినిధి మార్చి 08:(తెలంగాణ పత్రిక)

ఏడుపాయల వన దుర్గ భవాని మాతను ఆదివారం హై కోర్ట్ జడ్జి సురేందర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వీరికి ఆలయ అర్చకులు జేసి నగేష్ ఈవో మఠం వీరేశం, పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు.

## సాగర్ ఎడమ కాలువలో వ్యక్తి గల్లంతు తీవ్ర విషాదంలో గ్రామస్తులు



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 8:(తెలంగాణ పత్రిక):-

నాగార్జునసాగర్ ఎడమ కాలువలో వ్యక్తి గల్లంతయిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తడకమళ్ళ గ్రామ శివారులోని తలుపులు సమీపంలో సాగర్ ఎడమ కాలువలు ముగ్గురు యువకులు కలిసి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి గల్లంతయ్యాడు. మరో ఇద్దరు యువకులు కొట్టుకుపోతుండగా స్థానికులు కాపాడారు గల్లంతయిన వ్యక్తి వేమనపల్లి మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అనంతరం గాలింపు చేపట్టారు ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రక్తదానం, ఉచిత వైద్య శిబిరం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చి 8,(తెలంగాణ పత్రిక)




ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాజంలో మహిళల ఆరోగ్యం, సంక్షేమం పట్ల అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కట్ల చంద్రశేఖర్ రెడ్డి, మరియు మాదాపూర్ కాలమేట్ సింధు హాస్పిటల్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్‌లోని సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం మరియు రక్తదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపించే వ్యాధులు, రక్తహీనత, శరీర రోగనిరోధక శక్తి, అలాగే ట్రాన్స్మిట్ అయ్యే వ్యాధులపై అవగాహన కల్పించారు. మహిళలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు, మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఆరోగ్యవంతుడూ రక్తదానం చేయడం ఒక గొప్ప సేవ అని నిర్వాహకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి, తెలిపారు. రక్తదానం చేసిన వారికి అభినందనలు తెలియజేసి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి చందానగర్ డివిజన్ పరిధిలోని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వైద్య శిబిరం మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాల్గొన్న వారు తెలిపారు. ఈ సందర్భంగా కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం మరియు సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళల సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు, వైద్య సిబ్బంది, యువత మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కంపోస్ట్ షెడ్డు మరియు పొడి వనరుల సక్రమంగా ప్రాసెస్ చేయాలి





- అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని
- మహిళాలకు సన్మానం

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 08 మార్చి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ రోజు 08.03.2026 నాడు కంపోస్ట్ షెడ్డు మరియు పొడి వనరుల సేకరణ కేంద్రం ను సందర్శించి సక్రమంగా ప్రాసెస్ చేయుటకు సిబ్బందికి తగు సూచనలను జారీ చేయడం జరిగింది. తదనంతరం, ఈరోజు "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" పురస్కరించుకొని మెదక్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు మరియు వైస్ చైర్ పర్సన్ దొంతి నరేష్ గౌడ్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చైర్ పర్సన్ ని శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు, తదనంతరం మహిళా కౌన్సిలర్లను మున్సిపల్ మహిళా సిబ్బందిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు. మరియు ఒకరికొకరు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లు మహిళా సిబ్బంది మాట్లాడుతూ మహిళలు సమాజంలో సాధిస్తున్న వివిధ విజయాలను, మరియు జీవితంలో వారు ఎదుర్కొన్న స్వీయ అనుభవాలను నెమరు వేసుకున్నారు. తర్వాత చైర్ పర్సన్ మరియు వైస్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సమాజంలో మహిళలు అనేక విజయాలు సాధిస్తున్నారని, మహిళా సాధికారత లేకుండా ఏది సాధ్యం కాదని, ముఖ్యంగా మహిళలు విద్య, ఉపాధి, రాజకీయాలు, క్రీడలు, మరియు వివిధ రంగాలలో అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారని, మహిళల్లో ఏదైనా సాధించాలనే తపన చాలా ఉంటుందని చైర్ పర్సన్ మరియు వైస్ చైర్ పర్సన్ చెప్పడం జరిగింది. ముఖ్యంగా మహిళ పారిశుద్ధ సిబ్బందిని చైర్ పర్సన్ అభినందిస్తూ వారు ఉదయాన్నే నిద్ర లేచి పట్టణంలోని అన్ని వీధులను శుభ్రపరచడం జరుగుతుందని పారిశుధ్య మహిళ సిబ్బంది పనులలో అంతరాయం ఏర్పడితే ప్రజలకు చాలా కష్టమని, వారు చేసే పని చాలా గొప్పదని, పారిశుద్ధ మహిళా సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసినారు. మరియు చైర్ పర్సన్ మహిళల గురించి స్వయంగా రాసిన ఒక కవిత్వాన్ని చదివి వినిపించినారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా పోలీసులను ఘనంగా సన్మానించిన నర్సంపేట టౌన్ సిఐ శ్రీనివాస్

నర్సంపేట మార్చి 8 తెలంగాణ పత్రిక



నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు, వేడుకల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసు సిబ్బంది అందిస్తున్న సేవలను బేస్ అంటూ కొనియాడిన టౌన్ సిఐ శ్రీనివాస్ , కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు అలాగే మహిళా పోలీసులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ నిర్మాణంలోనే కాకుండా దేశ అభివృద్ధిలో కూడా కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విద్య ఉపాధి పరిపాలన వ్యాపారం విజ్ఞానం రాజకీయాలు ప్రజలకు సేవ చేసే పోలీస్ రంగాల్లో వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు కొనసాగుతున్నారని కొనియాడారు,ప్రభుత్వాలు మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా పోలీస్ సిబ్బంది మధ్య ఏకాభిప్రాయత, బృందంగా పని చేసే భావన బాధ్యత పెరిగిందని మహిళ పోలీస్ లు చెప్పారు. నర్సంపేట పోలీస్ కమిషనర్ పరిధిలో మహిళా దినోత్సవాలను నిర్వహించడం సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సీఐ శ్రీనివాస్, ఎస్సై అరుణ్ కుమార్, ఎస్సై రవికుమార్,ఏఎస్ఐలు,కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# మెగా రైతు మేళాలో ముధోల్ రైతులు

ముధోల్:08మార్చ్(తెలంగాణ పత్రిక)



హైదరాబాద్ పట్టణంలోని కోరమండల్ ఇంటర్నేషనల్ (ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ)ఆధ్వర్యంలో మెగా రైతు మేళా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ మెగా రైతు మేళాలో ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఆకుల దినేష్ ,ముధోల్ నియోజకవర్గంలోని విట్టోలి, దౌలతాబాద్, కారేగాం, కిరుగుల్, తిమ్మాపూర్ గ్రామాల నుండి సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు. రైతులు పండించే పంటలు ఎరువులు పంట సంరక్షణ సమగ్ర పోషక నిర్వహణ శాస్త్రీయ జ్ఞానం ఆధునిక సాంకేతి గురించి రైతులకు అవగాహన కల్పించారు. దీంతో రైతులు శాస్త్రవేత్తలు పంటల పైన పలు సలహాలు సూచనలను అందజేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మహిళా శక్తి దేశానికి వెన్నెముక : ఎంపీడీవో వెంకటేశ్వరరావు

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 8.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పినపాక ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, భూపాలపట్నం గ్రామపంచాయతీలో సర్పంచ్ తొలేం స్వప్న ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో ప్రతి పురుషుడు మహిళలను గౌరవించాలని, మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుందని కుటుంబాలు బలంగా ఉంటే సమాజం మెరుగైన అభివృద్ధితోపాటు అన్ని రంగాలలో దూసుకుపోతుందని, మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో రాణించాలని ఆయన కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో మహిళల సేవలు అమోఘమని తెలియజేశారు. మహిళలు వారి హక్కులను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలు 33% మహిళలకు రిజర్వేషన్ కల్పించడం హర్షనీయమన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉప



సర్పంచ్ నిట్ట శిరీష, వెంకట్రావుపేట సర్పంచ్ సింధు, వార్డు మెంబర్లు సంధ్యా రాణి, బొగ్గం రమణ, నిట్ట సావిత్రి, తులసమ్మ, మహేంద్ర, నరసింహారావు, అంగన్వాడీ టీచర్ సుజాత, ఆశా వర్కర్ నీలమ్మ పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, మార్చి 8(తెలంగాణ పత్రిక ప్రతినిధి )

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో లెక్చరర్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కో ఆర్డినేటర్ సుబ్బారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ కౌన్సెలర్లు రాధిక, స్రవంతి, సుమలత, సమత, అటెండర్స్ అరుణ, నాగమణి క్ కటింగ్ చేయించి, అంబేద్కర్ కౌన్సెలర్లందరితో కలిసి వారికి పుష్ప గుచ్చాలు అందించి, శాలువాలు కప్పి, క్ కటింగ్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్లారా జట్కిన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆదర్శమని, అంతర్జాతీయ మహిళ దినోత్సవానికి కృషి చేశారని, చదువుల తల్లి, మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే, రమాబాయి అంబేద్కర్, మదర్ థెరిస్సా, ఝాన్సీ రాణి, రాణి రుద్రమా దేవి, ఇందిరా గాంధీ వంటి వారు చేసిన సేవలు మరువలేనివని, వారు అందరికీ ఆదర్శమని, సృష్టికి మూలం మాతృ మూర్తని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కౌన్సెలర్లు గడ్డం శ్యాం కుమార్ గౌడ్, సుద్దాల శ్రీనివాస్, కవ్వంపల్లి సతీష్, జెట్టి రాము, సాగర్,



సందీప్, రామకృష్ణ, సీతారామాంజనేయ్, కిరణ్ ,ఓధలు ,శివ, కోటి, గజేందర్, , నరేష్, రాజు ,రవీందర్, క్లర్క్ రవి అధిక సంఖ్యలో కౌన్సెలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ ను ఘనంగా సాల్వతో సత్కరించిన రోటరీ క్లబ్ చైర్మన్ ఇరుకు కోటేశ్వరరావు

నర్సంపేట మార్చి 8 తెలంగాణ పత్రిక

నర్సంపేట కాకతీయ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు.కాకతీయ కళాశాలలో మహిళ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ కు పుష్పగుచ్చం అందజేసి శాల్వాతో సత్కరించారు , డాక్టర్. దివ్య చంద్ర , రోటరీ క్లబ్ చైర్మన్ కోటేశ్వరరావు, అయ్యప్ప గుడి అధ్యక్షుడు సురేష్ విచ్చేయడం జరిగింది. ఇట్టి వేడుకలో మహిళల యొక్క ప్రాముఖ్యాన్ని గొప్పగా చెప్పడం జరిగింది. అలాగే కళాశాల విద్యార్థినులకు స్ఫూర్తిని చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ చైర్మన్ ఇరుకు కోటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు కుటుంబ నిర్మాణంలోనే కాకుండా దేశ అభివృద్ధిలో కూడా కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు, విద్య ఉపాధి పరిపాలన వ్యాపారం విజ్ఞానం రాజకీయాల్లో రంగాల్లో వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని



కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి. మాధవ రెడ్డి , ఏవో వీరా రెడ్డి ,అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# “ ఘనంగా పాఠశాల వార్షికోత్సవం“

- సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు

కామారెడ్డి, మార్చి8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండలం మండలం కల్వరాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని,పాఠశాలపై సమాజంలో విశ్వాసం బలపడుతుందని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ పాఠశాలను ముందుకు నడిపిస్తున్న హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వార్షికోత్సవాల వంటి వేదికలు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను వెలికితీసే




అవకాశమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల పై సమాజంలో నమ్మకం పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# వీణవంక చెరువులో అడుగంటిన సాగునీరు..

- ఎండిపోతున్న పంట పొలాలు ఆందోళనలో రైతన్నలు..
- సానుకూలంగా స్పందించిన ఇరిగేషన్ డిఈఈ మమత..

వీణవంక ప్రతినిధి, మార్చి 8 ( తెలంగాణ పత్రిక).

వీణవంక గ్రామ శివారులోని వీణవంక శివారులో అడుగంటి పోతున్న నీరు, ఆగమైతున్న రైతన్నలు.. ఎండిపోతున్న పంట పొలాలు.. ఎస్ ఆర్ ఎస్ పి సాగునీటి కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలు. వీణవంక చెరువు టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన మిషన్ కాకతీయ పథకంలో చేయాల్సిన తూము రిపేరు చేయకపోవడం వల్ల, సాగునీరు, ఎండాకాలం, వానాకాలం అనే తేడా లేకుండా 24 గంటలు వృధాగా తూము నుండి వెళ్లడం వల్ల, ఈనాడు రైతులకు పంట పొలాలకు నీళ్లు పారించేందుకు నీరు లేక రైతులు తల్లడిల్లుతున్నారు . పంట పొలాలకు చెరువులో సరిపడా నీళ్లు లేక, రైతులు రేయింబవళ్లు నిద్రాహారాలు మాని , రాత్రి అనక, పగలనక సాగునీటి కోసం నిమిష, నిమిషం కష్టపడుతున్నామని, ఒక నెల గడిస్తే, పంట చేతికి వస్తుందని, సాగునీటి పారుదల అధికారులు వెంటనే స్పందించి, బేతిగల్ చెరువు నుండి, కనపర్తి బంధంకుంట గుండా వీణవంక చెరువులోకి సాగునీటి విడుదల చేయాలని నీటి పారుదల శాఖ అధికారులను వేడుకుంటున్నారు. రైతుల బాధలపై హుజురాబాద్ ఇరిగేషన్ డి ఈ ఈ మమత ను వివరణ కోరగా, ఆమె సానుకూలంగా స్పందిస్తూ రైతులకు సాగునీటిని అందించేందుకు మా వంతుగా కృషి చేస్తామని, రాబోవు ఎండాకాలంలో చెరువులోనే తూముల మరమత్తు చేయడం జరుగుతుందన్నారు.



రెండు రోజుల క్రితం వీణవంక చెరువును పరిశీలించడం జరిగిందని, చెరువులోకి మా సిబ్బందితో కలిసి,నీటి మార్గాలను అన్వేషించి, ఎస్సారెస్పీ కెనాల్ నీటితో వీణవంక చెరువును నింపే ప్రయత్నం చేస్తామన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- సర్పంచ్ షబానా- ఎజాజ్ ఉద్దీన్



ముధోల్: 08 మార్చ్ (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ షబానా-ఎజాజోద్దీన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పారిశుద్ధ్య, ఐకేపీ శాఖలకు చెందిన మహిళలను గౌరవంగా అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.దీంతో సర్పంచ్ మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని తెలియజేశారు. భారతదేశంలో మహిళను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా ఐకెపి, కార్యకర్తలను స్వీట్లు తినిపించి ఘనంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్, ఈవో అన్వర్ అలీ, ఏపిఎం గురుచరణ్, వార్డ్ సభ్యులు నర్మదా గంగాధర్, రేణుక సాయినాథ్, మహమ్మద్ అబ్దుల్ ఖాళీక్, జామిల్,తోపాటు ఐకేపీ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల సహకారంతో ఇసుక అక్రమ రవాణా



తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం. మార్చ్ 8.

నిజాంబాద్ జిల్లా బోధన్ డివిజన్లోని సాలూరు మండలం మందర్న పరిసరాల్లో యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు రాత్రి 12 గంటల నుండి ఉదయం నాలుగు గంటల వరకు రెండు డాక్టర్లు ఎక్కువ బొలెరో వాహనంతో ఇసుక తరలిస్తున్నారు స్థానిక అధికారుల సహకారంతోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు జిల్లా కలెక్టర్ స్పందించి ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు దయచేసి ఇప్పటికైనా ఇసుక రావాలని అరికట్టాలని ఇసుక అక్రమ రవాణా వల్ల గోదావరిని మొత్తం దోచేస్తున్నారంటున్నారు. పై అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా వెంటనే చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బట్టలు అందజేసిన మాజీ జడ్పిటిసి



కామారెడ్డి ,మార్చ్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఆదివారం దోమకొండకు చెందిన జాల జమున- రాజేందర్ ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం సందర్భంగా, మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్ లబ్ధిదారుకు బట్టలను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ పాలనలోనే నిరుపేదలకు ఇల్లు నిర్మాణాలు మంజూరయ్యాయని అన్నారు. మాజీమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కృషితోనే దోమకొండ మండలంలో ఇళ్ల మంజూరు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా కార్యదర్శి అబ్రబోయిన స్వామి, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, నాయకులు శంకర్ రెడ్డి, నర్సారెడ్డి, నల్లపు శ్రీనివాసు, మర్రి శేఖర్, బట్టి రాములు, బాలరాజు, శమీ్మ, నయీమ్, రమేష్, నరేష్ రెడ్డి, అబ్రబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిడిసికి నూతన భవనం కేటాయించాలి

కామారెడ్డి, మార్చ్8,(తెలంగాణ పత్రిక):



ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీకి సిడిసికి గవర్నమెంట్ భవనం కేటాయించాలని సిడిసి చైర్మన్ ఇర్షాదోద్దీన్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారుడు సీడీసీ చైర్మన్ అభ్యర్థన మేరకు ప్రభుత్వ భవనం కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం లో భాగంగా చెత్త సేకరణ

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 08 (తెలంగాణ పత్రిక):



మాసాయిపేట మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఆదివారం 12వ వార్డులో చెత్త సేకరణ పరిశుభ్రతపై స్థానిక సర్పంచ్ కృష్ణారెడ్డి దృష్టి సారించి కాలనీ వాసులతో చర్చించి పేరుకపోయిన చెత్త సేకరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడారు. మన గ్రామం మన శుభ్రత ప్రగతికి మెట్లు అనే సంకల్పంతో ప్రతివాడులో పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనందరిపై ఎంతో ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రత ఉంటేనే మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. తాగునీటి సరఫరాలో కలుషితం అయితే వెంటనే ఆ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎవరి వాడకు వారు డ్రైనేజీల్లో చెత్త వేయకుండా చెత్తబుట్టిలో వేసి చెత్త బండి వచ్చిన అనంతరం ట్రాక్టర్లో వెయ్యాలని సూచించారు. మన ఇంటి పరిసరాల పరిశుభ్రత తోనే మన ఆరోగ్యం బావుంటుందని తెలిపారు. ఈయన వెంట పంచాయతీ సెక్రెటరీ వార్డు సభ్యులు ఉన్నారు.

## నిరుపేదలకు రంజాన్ తోఫా పంపిణీ...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)08/03/26

వడ్డేపల్లి మున్సిపాలిటీలోని శాంతినగర్, వడ్డేపల్లి, పైపాడ్‌లలో ఉండే నిరుపేద ముస్లిం 25 కుటుంబాలకు రంజాన్ పండగకు అవసరమయ్యే నిత్యసర సరుకులను ఒక కిట్‌లా తయారు చేసి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతు "ప్రతి ఒక్కరు పండగ మంచిగా జరుపుకోవాలని ఈ నిత్య వసర సరుకులు పంపిణీ చేస్తున్నామని, గత నాలుగు సంవత్సరాలనుండి రేషన్ పంపిణీ చేస్తున్నామని, ఇలా నిత్య వసర సరుకులు పంపిణీ చేయడానికి కొద్దీ మంది దాతలు సహకరిస్తున్నారని, భవిష్యత్తులో అందరి సహకారంతో మరిన్ని కార్యక్రమాములు నిర్వహిస్తామని ప్రతి ఒక్కరు పండగ మంచిగా జరుపుకుంటే అదే సంతోషమని, ఇలా సేవా చేసే అవకాశం మాకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు షేక్ అస్లాం షరీఫ్, మాలిక్, రమేష్,సంజీవరాజు, ఖలీల్, రిహన్ పాల్గొన్నారు.

## గోడ దూకిగుడిలో చోరీకి యత్నించిన యువతి

కామారెడ్డి, మార్చ్ 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

చిత్తు కాగితాలురోడ్లపై పడేసిన ప్లాస్టిక్ బాటిళ్లు ఏరుకుంటూ వచ్చిగోడ దూకి గుళ్లో దొంగతనానికి యత్నించగా ఎదురుగా ఉన్న ఇంట్లో వారు గమనించి దొంగ యువతిని పట్టుకున్న ఘటన ఆదివారం సాయంత్రం కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితేమెదక్ జిల్లా రామాయంపేట కు చెందిన చిత్తు కాగితాలు ఏరుకునే యువతి కాగితాలు ఏరుకుంటూ వస్తూ... జిల్లా పరిషత్ బాలికల పాఠశాల సమీపంలో ఉన్న శివ పంచాయతన వెంకటేశ్వర ఆలయం వద్దకు చేరుకుంది. ఆలయం మూసి ఉండడంతో పక్కనే ఉన్న ప్రహరీ గోడ దూకి లోనికి ప్రవేశించింది. వెంకటేశ్వర స్వామి గర్భాలయం తలుపులు మూసి ఉండడంతో, వాటికి వేసిన ఇనుప చైనును గట్టిగా గుంజి తలుపులను తెరిచి లోపలికి వెళ్ళింది. ఏదో అలికిడి వినిపించడంతో ఎదురుగా ఉన్న ఇండ్లలో అద్దెకు ఉన్నవారు, చుట్టుపక్కల వారు గమనించి వెంటనే అక్కడికి చేరుకొని విగ్రహాలు ఎత్తుకెళ్లేందుకు వచ్చిన దొంగ యువతిని పట్టుకొని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వారు ఆలయానికి చేరుకున్న వెంటనే దొంగతనానికి వచ్చిన యువతిని పట్టణ ప్రజలు వారికి అప్పగించడంతో, వాహనంలో ఎక్కించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు.

# సుద్దులం గ్రామ పరిధిలో అక్రమ మొరం తవ్వకాలు

- మొరం అక్రమ తవ్వకాలకు స్పందించని కోటగిరి మండల తాసిల్దార్..? ప్రభుత్వ ఆదాయానికి గండి.
- పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ అధికారులు. చర్యలకు వెనుకాడడంపై పలు అనుమానాలు.

తెలంగాణ పత్రిక :మార్చ్ 8 కోటగిరి మండలం:



కోటగిరి మండలం సుద్దులం గ్రామ పరిధిలో జరుగుతున్న మొరం అక్రమ తవ్వకాలపై స్థానికులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామ రహదారి మరమ్మతుల పేరుతో ఎటువంటి అనుమతులు లేకుండానే గుట్ట ప్రాంతం, స్మశాన వాటిక సమీపంలో భారీగా తవ్వకాలు చేపట్టినారు. ఈ అక్రమ రవాణా స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలోనే జరిగిందని, (వాల్టా) చట్టాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మొరం అక్రమ తవ్వకాల పై జిల్లా మైనింగ్ మండల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వలన రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి నిత్యం లక్షల రూపాయల గండి పడుతున్నా, మండల తాసిల్దార్‌తో పాటు మైనింగ్ అధికారులు స్పందించక పోవడంపై అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. జిల్లా ఉన్నత అధికారులు, వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అక్రమ తవ్వకాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టీసీలో మహిళల పనితీరు అభినందనీయం డిఎం శ్రీనివాస్

కోదాడ, మార్చి08(తెలంగాణ పత్రిక):



ఆర్టీసీలో మహిళల పనితీరు అభినందనీయమని డిఎం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కోదాడ డిపో ఆవరణలో అంతర్జాతీయ మహిళల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డి ఎం శ్రీనివాస్ లు పాల్గొని కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆటపాటలతో ఘనంగా సందడి చేశారు. ఈ సందర్భంగా డిఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ. ఇంటి బయట అనేక ఒత్తిళ్లు ఎదురుకొన్న ఎంతో బాధ్యతగా విధులు నిర్వహిస్తారని కొనియాడారు. మహిళ దినోత్సవాన్ని పునస్కరించుకొని కోదాడ ఆర్టీసీ డిపోలో మున్సిపల్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ. ఈ తరం మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఆకాంక్షిస్తూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డాక్టర్ ప్రమీల, డిఎం శ్రీనివాస్, సిఐ నాగశ్రీ, మహిళా కండక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరవాయి గ్రామంలో విద్యార్థి జయరాజ్ మృతితో అలుముకున్న విషాదఛాయలు

- ఆదివారం సెలవు కావడంతో తోటి స్నేహితులతో వెళ్లి ఈత రాక ప్లాస్టిక్ డబ్బాలు ఊడిపోయి - తిరిగిరాని లోకాలకు వెళ్లిన విద్యార్థి జయరాజ్
- గ్రామ సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి,మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి,గ్రామస్థుల సహాయంతో ఫైర్ ఇంజన్ ద్వారా జయరాజ్ మృతదేహాన్ని వెలికితీత
- పోస్టుమార్టం నిమిత్తమై గద్వాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలింపు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)08/03/26



మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన వెంకటన్న శంకరమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. రెండవ కుమారుడు జయరాజ్ వయసు (14 )సంవత్సరాలు. గద్వాల పట్టణం చింతలపేట బాయ్స్ హై స్కూల్ ల్లో 9వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవుదినం కావడంతో స్వంత గ్రామం అమరవాయిలో స్నేహితులతో పాటుగా గ్రామంలోని అతి సమీప బావి దగ్గరకు ఈత నేర్చుకోడానికి వెళ్లిన సమయంలో తన నడుముకు కట్టుకున్న డబ్బాలు తొలగిపోవడంతో నీటిలో మునిగి మృత్యువాత పడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే గ్రామ సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి,మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన వారు మల్దకల్ మండల ఎస్సై కె.శ్రీహరి కి సమాచారం ఇచ్చి గద్వాల నియోజకవర్గ ఫైర్ ఇంజన్ వాహనాన్ని పిలిపించి బావిలో నిండుగా వున్నా నీటిని తొలగింపజేసి అప్పటికే మృత్యువాత పడ్డ విద్యార్థి జయరాజును బయటికి గ్రామస్థులతో కలిసి తీసుకు వచ్చే విధంగా సహాయ పడ్డారు. అనంతరం ఎస్సై. కె.శ్రీహరి సూచనల మేరకు హెడ్. కానిస్టేబుల్ గోపాల్ నాయక్ గ్రామానికి చేరుకొని విద్యార్థి జయరాజ్ మృతి పట్ల శవ పంచనామ నిర్వహించి తల్లితండ్రుల సహకారంతో మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు సమాచారం. విద్యార్థి అంత్యక్రియలు సోమ వారం అమరవాయి గ్రామంలో జరుగబోతున్నట్లు బంధువుల ద్వారా తెలిసిన సమాచారం. ఏది ఏమైనా ముందే వేసవికాలం కాబట్టి ప్రతి తల్లిదండ్రులు తమరి పిల్లలను బోరు బావుల దగ్గరకు వెళ్ళనీయకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని.

# జగిత్యాల డబుల్ బెడ్ రూమ్ అర్బన్ కాలనీలో ఘనంగా శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

జగిత్యాల ప్రతినిధి, మార్చి 8 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ అర్బన్ కాలనీలో స్వయంభు శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య, ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా నిర్వహించబడింది. శని, ఆదివారాల్లో జరిగిన ఈ వేడుకల్లో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

**శాస్త్రోక్తంగా విశేష పూజలు**

శనివారం ఉదయం 8 గంటల నుండి విశ్వక్సేన ఆరాధనతో పూజలు ప్రారంభమయ్యాయి. అనంతరం పుణ్యాహవచనం, ప్రతిష్ఠా సంకల్పం, కంకణధారణ, ఋత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, చతుస్థానార్చన, అగ్ని ప్రతిష్ఠ, జలాధివాసం వంటి శాస్త్రోక్త కార్యక్రమాలను అర్చక బృందం ఘనంగా నిర్వహించారు. అదేరోజు సాయంత్రం మండప ఆరాధన, మూలమంత్ర జపం, హోమం, కళశాభిషేకం, ధాన్యాధివాసం, పుష్పసహిత శయ్యాదివాసం వంటి విశేష క్రతువులు జరిగాయి.

**వైభవంగా ప్రాణ ప్రతిష్ఠ**

మార్చి 8వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి ఉత్సవంలో అత్యంత కీలకమైన ఘట్టాలు జరిగాయి. వాస్తు యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలను వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. అనంతరం బలి (కుంభము), మహాపూర్ణాహుతి కార్యక్రమాలతో హోమం పూర్తయింది. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలను నిర్వహించిన ఋత్వికులను నిర్వాహకులు ఘనంగా సన్మానించి ఆశీర్వచనం తీసుకున్నారు.

**ముగిసిన వేడుకలు - అన్నప్రసాద వితరణ**

విగ్రహ ప్రతిష్ఠ అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కాలనీ నివాసితులు, పట్టణ ప్రజలు మరియు భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శివశక్తి బాయ్స్ ఆధ్వర్యంలో భక్తులు సమన్వయంతో ఈ మహోత్సవాన్ని దిగ్విజయం చేశారు.

# మార్చి 10న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయండి

- టీ ఏ వి ఈ జేఏసీ 1535 పవర్ ఎంప్లాయ్ టిజి ట్రాన్స్కో స్టేట్ వైస్ చైర్మన్ పూట్ల ప్రభుదాస్..

వీణవంక ప్రతినిధి, మార్చి 8 ( తెలంగాణ పత్రిక).



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులు తేదీ 10 మార్చ్ 2026 రోజున ఎస్పీడీసీఎల్ మింట్ కాంపౌండ్ హైదరాబాద్‌లో జరిగే మహాధర్నా కార్యక్రమంలో పాల్గొని కన్వర్షన్ ఏపీ ఎస్పీ రూల్స్ డిమాండ్స్ కోసం ధర్నాలో పాల్గొని విజయవంతం చేయవలని, టిఏవి ఈ జేఏసీ 1535 పవర్ ఎంప్లాయిస్ టీజీ ట్రాన్స్కో స్టేట్ వైస్ చైర్మన్ పూట్ల ప్రభుదాస్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

# ఆదర్శ గ్రామానికి మార్గదర్శి కుసం రాజమౌళికి కన్నీటి వీడ్కోలు


- ఒక సాధారణ గ్రామాన్ని దేశం మొత్తం గౌరవించేలా తన నాయకత్వంలో దేశానికి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన నాయకుడు
- అభివృద్ధి ఎలా ఉండాలో దేశానికి చూపించిన గొప్ప వ్యక్తి కుసం రాజమౌళి
- దేశ ప్రధాని కూడా ప్రశంసించిన గ్రామ నేత
- ప్రధానమంత్రి స్వయంగా ఆహ్వానించడం ఆయన సేవలకు దక్కిన గొప్ప గౌరవం

పరకాల/గీసుకొండ/ మార్చి 8 తెలంగాణ పత్రిక

భారతదేశంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా గంగదేవిపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు, గ్రామాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి ఆదివారం రోజు గుండెపోటుతో అకస్మాత్తుగా కన్ను మూయడం తీవ్ర విషాదం. ఒక సాధారణ గ్రామాన్ని దేశం మొత్తం చూసేలా చేసిన దూరదృష్టి నాయకుడు ఆయన. నాయకత్వంలో గంగదేవిపల్లి గ్రామం దేశానికి ఆదర్శ గ్రామంగా నిలిచింది. గ్రామాభివృద్ధి ఎలా ఉండాలో దేశానికి చూపించిన గొప్ప వ్యక్తి ఆయన.

**మోడీ ప్రస్తావన ప్రత్యేక హైలైట్**

దేశ ప్రధాని కూడా ప్రశంసించిన గ్రామనేత గంగదేవిపల్లి గ్రామం సాధించిన అభివృద్ధిని చూసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు కూడా ప్రశంసించారు. మన్ కి బాత్" కార్యక్రమంలో గంగదేవిపల్లి గ్రామాన్ని ప్రస్తావిస్తూ గ్రామాభివృద్ధి నమూనాను దేశానికి ఆదర్శంగా పేర్కొన్నారు. అంతేకాదు ఢిల్లీలో జరిగిన సంసద్ ఆదర్శ గ్రామ యోజన ప్రారంభ కార్యక్రమానికి గంగదేవిపల్లి ప్రతినిధుల తో పాటు రాజమౌళి ని ప్రత్యేకంగా ఆహ్వానించడం ఆయన సేవలకు దక్కిన గొప్ప గౌరవం.



**భావోద్వేగ ముగింపు**

ప్రపంచం నలుమూలల నుంచి అధికారులు, ప్రతినిధులు గంగదేవిపల్లి గ్రామాన్ని అధ్యయనం చేయడానికి రావడం ఆయన విజన్‌కు నిదర్శనం. ఒక చిన్న గ్రామాన్ని దేశానికి ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావుడు కూసం రాజమౌళి. ఈ రోజు ఆయన లేరన్న వార్త గంగదేవిపల్లి గ్రామానికి మాత్రమే కాదుడ గ్రామాభివృద్ధి కోసం కృషి చేసే ప్రతి ఒక్కరికీ తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు మా ప్రగాఢ సానుభూతి.

# మహిళలకు గౌరవం లభించిన చోట విజయం వెల్లివిరుస్తుంది

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 08 తెలంగాణ పత్రిక.

ప్రతి మహిళా ఒక శక్తి స్వరూపం, ఒక స్ఫూర్తి ప్రదాత అని తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ ట్రస్ట్ మాజీ చైర్మన్ కాశీగారి యాదగిరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ సహకారంతో, నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచాయి. భారతమాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, వందే మాతరం గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళల చేత కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.కేవలం పండుగలా కాకుండా, మహిళల్లోని ప్రతిభను వెలికితీసేలా సేవాభారతి విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. చిత్రలేఖన పోటీల ద్వారా చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికితీసి, విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన మహిళలను శాలువా, షీల్డ్‌లతో సత్కరించి, వారి పట్టుదలకు గౌరవాన్ని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ మాట్లాడుతూ.. మహిళలు ప్రతి రంగంలోనూ ప్రతిభ కనబరుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళా సాధికారతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమార స్వామి, గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళలకు సమాన అవకాశాలు, ప్రోత్సాహం అందించినప్పుడే నవసమాజ నిర్మాణం



సాధ్యమవుతుందని ఆకాంక్షించారు. ఈ వేడుక కేవలం ఒక్క రోజుకే పరిమితం కాకూడదని, ప్రతి రోజూ మహిళా గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, గుమ్మడి కుమార్, రాము యాదవ్, యాదగిరి భాస్కర్, ట్రస్ట్ ప్రతినిధులు రాపోలు సత్యయ్య, దొంత రాజు, సామల యాదయ్య, క్లబ్ సభ్యులు రమేష్ రెడ్డి, హేమలత, స్వప్న, ఆడికే శ్రావణి గుర్రం తిరుపతమ్మ మరియు వందలాది మంది మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పివి వ్యాక్సినేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- వ్యాక్సిన్ మహిళల ఆరోగ్య రక్షణకు కీలకం.

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 08 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్ సి)లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా 9 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఉచితంగా హెచ్‌పివి టీకాలు అందుబాటులోకి వచ్చాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.గర్భాశయ క్యాన్సర్ నివారణలో హెచ్‌పివి వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని, ఈ టీకా ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, తల్లిదండ్రులు ఎటువంటి అపోహలు లేకుండా తమ పిల్లలకు ఈ టీకా వేయించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. శంషాబాద్ మండలం పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శంషాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్, మాజీ కౌన్సిలర్ జాంగిర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను స్వయంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలు, ఔషధాల అందుబాటు వంటి అంశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.అవసరమైన చోట మరిన్ని మెరుగుదలలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం శంషాబాద్ ప్రాంతంలో మహిళల ఆరోగ్య భద్రతకు మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఆరోగ్య వర్గాలు తెలిపారు.

# మహిళల శక్తికి వందనం అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)08/03/26

ఐజ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో గౌరవ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నరసింహులు పాల్గొని మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సైదులు, గౌరవ మహిళా కౌన్సిలర్లు సరోజమ్మ , శారదా సువర్ణ , పద్మమ్మ , నరసమ్మ , ఇతర కౌన్సిలర్లు , మహిళా సంఘాల సభ్యులు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ గారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉపాధి,



వ్యాపార రంగాల్లో ముందంజలో నిలుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించి, తమ లక్ష్యాలను ధైర్యంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అలాగే మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ తన జీవితంలో మరింత ఉన్నత స్థానాన్ని సాధించాలని ఆకాంక్షించారు. కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తూ దేశ అభివృద్ధికి బలమైన పునాది వేస్తున్నారని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ యువ నాయకులు అనిల్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్..



వీణవంక ప్రతినిధి, మార్చి 8( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్ రెడ్డి, తాత గంగాడి లింగారెడ్డి ఇటీవల మరణించగా, ఆదివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ పరామర్శలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చౌదరిగుడలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.



రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి08,తెలంగాణ పత్రిక

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం చౌదరిగుడ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌదరిగుడ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం మాట్లాడుతూ మహిళలు కుటుంబ నిర్మాణంలోనే కాకుండా దేశ అభివృద్ధిలో కూడా కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విద్య ఉపాధి పరిపాలన వ్యాపారం విజ్ఞానం రాజకీయాలు ప్రజలకు సేవ చేసే పోలీస్ రంగాల్లో వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు కొనసాగు తున్నారని కొనియాడారు,ప్రభుత్వాలు మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా దినోత్సవాలను నిర్వహించడం సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. అనంతరం మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చౌదరిగుడా ఉపసర్పంచ్ సంతపూరి ప్రేమ్ రాజ్, వార్డు సభ్యులు మామిళ్ళ సబిత మల్లేష్, తాళ్ల జయమ్మ, బక్క లలిత , చౌదర్ గూడా మహిళా మణులు పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 8:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డబ్బికార్ మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధికి ప్రధాన ఆధారమని, వారి హక్కులు, గౌరవం మరియు సమాన అవకాశాల కోసం సమాజం మొత్తం కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి నాయకత్వం వహిస్తున్నారని, వారి సాధికారత సమాజ పురోగతికి ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సంఘాలలో సమాజం కోసం కృషి చేస్తూ మహిళ హక్కుల కోసం పని చేస్తున్న మహిళ సోదరీమణులను ఘనంగా సన్మానించారు. మహిళల హక్కులు, సమానత్వం మరియు సాధికారతపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐడీడబ్ల్యూఏ నాయకురాలు అరుణ, పాదురి గోవర్ధన, ఊర్మిళ, పూలమ్మ, ప్రమీల, సైదమ్మ, పార్వతి, రాంబాయి, వివిధ సంఘాల నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, చౌగాని సీతారాములు, నాగయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందుగులలో రంజాన్ మాసానా ఇఫ్తార్ విందు

– మత సామరస్యానికి ప్రతీక



మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 08:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని ఇందుగుల గ్రామంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆదివారం సాయంత్రం అత్యంత కమనీయంగా జరిగింది. రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు విరమించి, గ్రామంలో మత సామరస్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు షేక్ ఉస్మాన్, షేక్ హుస్సేన్, షేక్ పాషా, మునుగోటి యాదగిరి, నాగరాజు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సోదరభావానికి, క్రమ శిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని, అల్లాహ్ ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. సాయంత్రం ప్రార్థనల అనంతరం అందరూ కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పలువురు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇఫ్తార్ వేడుకను జయప్రదం చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ (ప్రపంచ) మహిళా దినోత్సవం

– నిర్వహించిన జెఎస్ఎస్ డైరెక్టర్ వై.రాధాకృష్ణ.







మార్చి 8 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం నగరం: 12వ డివిజన్ రాధకృష్ణ నగర్ పార్క్ గోపాలపురం టైలరింగ్ సెంటర్స్‌లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరావు కాంగ్రెస్ పార్టీ లీడర్ బోడ శ్రవణ్ కుమార్, ఖమ్మం జిల్లా జెఎస్ఎస్ డైరెక్టర్ వై. రాధాకృష్ణ కేక్ కటింగ్ చేసి కార్యక్రమం జరుపుకున్నారు. ఖమ్మం లోని జన్ శిక్షన్ సంస్థాన్ ట్రైనింగ్ సబ్ సెంటర్స్‌లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత మరియు నైపుణ్యాభివృద్ధి యొక్క ప్రాముఖ్యత పై మార్గదర్శకత్వం అందించబడింది మరియు వివిధ కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి. డైరెక్టర్ వై. రాధాకృష్ణ, కార్పొరేటర్ చిరుమామిళ్ల నాగేశ్వరావు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్ర విద్య స్వావలంబన గురించి తెలిపారు. సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది నైపుణ్య శిక్షణ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. మహిళలు స్వతంత్రంగా మారాలని మరియు వారి నైపుణ్యాలను ఉపయోగించుకోవడం ద్వారా ముందుకు సాగాలని వారు ప్రోత్సహించారు. ఈ సందర్భంగా బోడ శ్రవణ్ కుమార్ 40 మంది మహిళలకు సొంత ఖర్చుతో చీరెలు పంచారు. సర్టిఫికెట్స్ మెమోంట్స్ అందించారు జె యస్ యస్ అందిస్తున్న శిక్షణ ప్రజలకు ఎంతో ఉపయోగం ఉందన్నారు. డైరెక్టర్ మాట్లాడుతూ రజియా టైలరింగ్ టీచర్ గా పనిచేసి ప్రస్తుతం ఒక రెడీ మెడ్ డ్రెస్ తయారీ, అమ్మకం చేస్తున్నారు వారు వారి ఆర్గనైజషన్లో షాపులో అనేకమంది మహిళలకు జీవనోపాధి కల్పిస్తున్నారు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈకార్యక్రమాన్ని అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు జితేంద్ర, విజయ్ కుమార్, ఆసిఫ్ మరియు రిసోర్స్ పర్సన్స్ చక్కగా ప్రణాళిక వేసి నిర్వహించారు. ప్రోత్సాహానికి చిహ్నంగా పాల్గొన్న మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరావు, బోడ శ్రవణ్ కుమార్, మహేష్ ఆర్ఎంపి డాక్టర్, రాంబాబు, పాషా జె యస్ యస్ డైరెక్టర్ వై రాధాకృష్ణ, జితేంద్ర, విజయ్ కుమార్ రిసోర్స్ పర్సన్స్ శాంతి, జాస్మిన్ రజియా అరుణ, అనిత, చాందిని, ఆసిఫ్, నిస్సర్, ఆషా, అరిఫా, పెద్ద సంఖ్యలో లబ్ధిదారుల మహిళలు మరియు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర యువజన నాయకుడు ఇలియాస్

కామారెడ్డి ,మార్చ్ 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబిబిపేట్ మండలం కోనాపూర్ గ్రామంలో చెప్యాల లత నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్ హాజరై, రిబ్బన్‌కట్ చేసి గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఆయన నూతన గృహంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని, లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పేదవాడి సొంతింటి కల సాకారం కావడమే ప్రభుత్వ ధ్యేయమని, యువతరం ఇలాంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు.

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చెప్యాల లత**

ఈ సందర్భంగా లబ్ధిదారు చెప్యాల లత మాట్లాడుతూ, తమకు సొంతింటి కల నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన యువ నాయకుడు మహమ్మద్ ఇలియాస్ గారు తమ చేతులతో ఇల్లు ప్రారంభించడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, (పీసీసీ జనరల్ సెక్రటరీ)సుతారి రమేష్ (బిబిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు) రాజు (మార్కెట్ కమిటీ చైర్మన్) మాజీ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్ర సేనా రెడ్డి మట్ట సీను సాత్విక సాయినాథ్, వెంకట్ గౌడ్, వెంకట్రావు, చెప్యాల రాజేష్, దడిగే శేఖర్, రవీందర్ రెడ్డి, నాగేశ్వర్, సలీం, మహేష్, శ్రవణ్ గౌడ్, గాడి లింగం, తోట రమేష్, నరసింహారెడ్డి, నాగరాజు, రవి, స్వామి, గంప ప్రసాద్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సీసీ రహదారులు, మురుగు నీటి కాల్వల నిర్మాణం

- జిల్లా ఇంచార్జి మంత్రి చొరవ
- రూ.60 లక్షలు మంజూరు
- రూ.40 లక్షలకు ప్రతిపాదనలు
- దేవులపల్లి యాదగిరి,టీపీసీసీ కార్యదర్శి



నంగునూరు, మార్చి 8 (తెలంగాణ పత్రిక)

సిద్ధిపేట మండలంలోని 13 గ్రామాలలో సీ సీ రహదారులు, మురుగు నీటి కాల్వల నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు అయ్యాయని పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి తెలిపారు. ఈ మేరకు పంపిన ప్రతిపాదనలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ.60 లక్షలు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ హైమావతి పరిపాలన అనుమతులు జారీ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదివారం కాంగ్రెస్ నాయకులకు అందించారు. ఈ సందర్భంగా టీ పీ సీ సీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరులో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తాము పంపిన ప్రతిపాదనలకు నిధుల మంజూరు చెయించారని పేర్కొన్నారు. నంగునూరు మండలంలోని అక్కెనపల్లి, బద్దిపడగ, గణపురం, మగ్దుంపూర్, పాలమాకుల, వెంకటాపూర్, గట్ల మల్యాల, తిమ్మాయిపల్లి గ్రామాలకు రూ.5లక్షల చొప్పున, కోనాయిపల్లి, అంక్షాపూర్, ఖాతా, కొండంరాజుపల్లి, ముండ్రాయి గ్రామాలకు రూ.4లక్షల చొప్పున మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు.

**రూ.54 లక్షలతో ప్రతిపాదనలు**

మండల కేంద్రమైన నంగునూరులో సిసి రహదారులు, మురుగు నీటి కాల్వల నిర్మాణానికి రూ.54 లక్షలతో జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తాజాగా ప్రతిపాదనలు పంపారని చెప్పారు. నల్ల పోచమ్మ రోడ్డు నుండి ఆటో యూనియన్ భవనం వరకు సీ సీ రహదారి, మురుగు నీటి కాల్వలకు రూ.10 లక్షలు,
రాంనగర్( గంగిరెడ్డుల కాలనీ)లో సీసీ రహదారులకు రూ.10 లక్షలు,మురికి కాల్వలకు రూ.5 లక్షలు, మల్యాల రాజు ఇంటి నుండి గ్రామ పోచమ్మ ఆలయం వరకు సీసీ రహదారులకు రూ.8 లక్షలు, మురికి కాల్వలకు రూ.5 లక్షలు, అనరాజు నాగరాజు ఇంటి నుండి అంజయ్య ఇంటి వరకు సీసీ రహదారికి రూ.3 లక్షలు, రాగీరు మల్లేశం ఇంటి నుండి అనరాజు చందు ఇంటి వరకు సీసీ రహదారులకు రూ.3 లక్షలు, రామచంద్రాపూర్ లోని బుడగ జంగాల కాలనీలో సీసీ రహదారులను నిర్మించేందుకు రూ.10 లక్షలు చేయాలని కోరగా వెంటనే స్పందించిన మంత్రి ప్రతిపాదనలు పంపారని పేర్కొన్నారు. నిధుల మంజూరుతో పాటు, తాజాగా ప్రతిపాదనలు పంపినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

**గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

గ్రామాలలో వీధుల రోడ్లు, మురికి కాలువలు పూర్తి స్థాయిలో నిర్మించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం కోసం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సిద్ధిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లేకున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో సమానంగా ఈ ప్రాంతానికి నిధులు మంజూరి చెయ్యడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గత పాలకులు సొంత పార్టీ వారికే నిధులు మంజూరి చేసి మిగితా నియోజకవర్గాలను విస్మరించి అభివృద్ధి నిరోధకులుగా మారారని ఆరోపించారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే, ఎంపీలు UGD నిధుల కేటాయింపు పై కృతజ్ఞతలు తెలిపిన ప్రజాప్రతినిధులు

తెలంగాణ పత్రిక 8 మార్చ్ 2026



వరంగల్ త్రినగరాలు అయిన వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి భారీ స్థాయిలో నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల సమయంలో త్రినగరాల అభివృద్ధి కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రూ.5257.20 కోట్ల భారీ నిధులను రాష్ట్రం కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎంపీ కావ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి రేవూరి ప్రకాష్ రెడ్డి కేఆర్ నాగరాజు శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నాడు ఎన్నికల్లో వరంగల్ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలని ముఖ్యమంత్రి ని కోరడం నేడు నిధులు మంజూరు చేసి పనులకు పరిపాలన పరమైన అనుమతులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాపై అమితమైన నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు నిలబెట్టుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. వరంగల్ నగర అభివృద్ధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కీలకమైందని తెలిపారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు కేటాయించడం సంతోషకరమని జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక మౌలిక వసతులు అత్యవసరమని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అమలులోకి వస్తే నగరాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో కూడా ఎంతో మేలు జరుగుతుందని ఆయన. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వరంగల్ అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని, భవిష్యత్తులో నగరాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసే దిశగా ఇది కీలకమైన అడుగుగా నిలుస్తుందని ఎమ్మెల్యే నాయిని. ఈ సందర్భంగా వరంగల్ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎం.పీ.ఓ అవగాహన కార్యక్రమం

– మండల పంచాయతీ అధికారి కొండపల్లి శ్రీదేవికి ఘన సన్మానం

తెలంగాణ పత్రిక మార్చ్ 8



ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పంచాయతీ అధికారిని శ్రీమతి కొండపల్లి శ్రీదేవిని మరియు వార్డ్ మెంబర్లను, అంగన్వాడీలను, ఆశ వర్కర్లను,గ్రామ సమైక్యల ను,గ్రామ దీపికలను,పారిశుద్ధ్య కార్మికులను రూరల్ మండలం మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బండి జగదీష్, సర్పంచ్ బండి సతీష్, ఉప సర్పంచ్ షేక్ దావూద్, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, గ్రామ పెద్దలు పప్పుల.రమణ, బండి.రవి, వార్డు మెంబర్లు చింతమల్ల సుధీర్, కందుల భాస్కర్, గుండె తిరుపయ్య గ్రామ జర్నలిస్టు వేణుగోపాల్ తదితరులు ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఎం.పి.ఓ శ్రీదేవి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చెత్తను వేరుచేయటంపై అవగాహన కల్పిస్తూ వారితోపాటు వీధులను శుభ్రపరిచి ప్రభుత్వం చేపట్టిన 99రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామస్థులు అందరూ భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు విజయ, తంగెళ్లపల్లి నారాయణమ్మ, అరికట్ల జ్యోతి, గ్రామ దీపిక విజయ, కోడిరెక్క విజేత,అంగన్వాడీ భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు తిరపమ్మ,సుజాత, పంచాయతీ కార్మికులు ధనమ్మ, హరీష్, తదితరులు పాల్గొన్నారు.